ESTD. 1921
P.S. బ్రాండ్
పారపాలిస్
100% స్వచ్ఛమైన వాటర్ ప్రూఫ్
లారీలకు, బస్సులకు, పడవలకు, ఫ్యాక్టరీలకు
మీకు కావలసిన సైజులలో లభించును.
పెద్దపోతులపల్లి నారాయణరావు అండ్ సన్స్,
హోల్సేల్ డీలర్స్, నామక్కల్ (సేలం జిల్లా)
నట్టివేరు బాలు, బాంబూ బిళ్ళు, కేన్వాస్
పడతి మంచం గుడ్డలు, లారీల వగ్గములు లభించును.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

DRINK Bajal
COOLEST COOL DRINK
ORANGE — LEMON — PINEAPPLE — & SODA COLA

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాదు — శుక్రవారం — 28-5-198 సంపుటం : 69 — సంచిక : 56 — పుటలు : 6 — వెల : 50 పైసలు — ★ HYDERABAD EDITION

భజన్‌లాల్ మంత్రివర్గం విస్తరణ: 8 మంది ఫిరాయింపుదార్లకు స్థానం

చండీఘర్, మే 27:

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భజన్ లాల్ తన మంత్రి వర్గాన్ని విస్తరించారు. 12 మంది క్యాబినెట్ హోదా మంత్రులు, ఆరుగురు సహాయమంత్రులు ఇక్కడి రాజభవన్‌లో గురువారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు.

మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో శ్రీ లక్ష్మణ్ సింగ్, శ్రీ లాల్ సింగ్, కూడా ఉండటం ఒక విశేషం. వీరిద్దరూ ఇంతకు పెండెంటులుగా ఎన్నికైనారు. ఎన్నికైన వెంటనే లోక్‌దళ్ నాయకుడు శ్రీ దేవీలాల్‌కు మద్దతు ప్రకటించారు.

శ్రీ లక్ష్మణ్ సింగ్ క్యాబినెట్ మంత్రిగా, శ్రీ లాల్ సింగ్ సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిద్దరూ గతంలో కూడా మంత్రులుగా పని చేశారు.

కాంగ్రెస్ (జె) శాసనసభా పక్ష నాయకుడు కర్నల్ రామ్ సింగ్ ప్రమాణ స్వీకార ఉత్సవానికి హాజరు కావడం మరో విశేషం. శ్రీ రామ్ సింగ్ గత అసెంబ్లీలో స్పీకర్‌గా వున్నారు. అటు భజన్ లాల్ నుంచి ఇటు దేవీ లాల్ నుంచి ఈయన చాలా ఒత్తిడికి లోనైనారు.

మంత్రివరంలో చేరిన 18 మందిలో పదిమంది మాత్రమే కాంగ్రెస్ (ఐ) వారు. లోక్‌దళ్ అభ్యర్థిగా ఎన్నికైన శ్రీ బ్రిజ్ మోహన్‌కు ఎదురుగురు ఇండిపెండెంట్లకు మంత్రి పదవులు లభించాయి. ఈ ఏడుగురిలో ఒకరైన శ్రీమతి కౌరాదారాణి తమ అభ్యర్థి అని కాంగ్రెస్ (జె) ప్రకటించింది.

ఇండిపెండెంట్లుగా ఎన్నికైనా 12 మందిలో ఏడుగురు ప్రస్తుత మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ (ఐ) శిబిరం లోకి మారినట్లు తేలిపోయింది. ఒక లోక్‌దళ్ అభ్యర్థి శ్రీ బ్రిజ్‌మోహన్ కూడా పార్టీమారి మంత్రి అయారు.

మొత్తం సీట్ 90 లో 89 స్థానాల ఫలితాలు మాత్రమే ప్రకటింపబడ్డాయి. వీటిలో కాంగ్రెస్ (ఐ) కి 36 మాత్రమే దక్కాయి వారిలో ఎనిమిది మంది ఇప్పుడు పార్టీ ఫిరాయించడంతో కాంగ్రెస్ (ఐ) బలం 44 కి పెరిగింది. మరో ఇద్దరు యం. ఎల్. ఎ.ల మద్దతును శ్రీ భజన్ లాల్ గట్టిగా సంపాదించి గలిగితే ఆయన ప్రభుత్వానికి ధోకా వుండదు.

భజన్‌లాల్ మంత్రివర్గంలో చేరిన వారిలో నలుగురు మాజీ మంత్రులున్నారు.

ఈ రెండు అరల మంత్రివర్గంలో ముగ్గురు మహిళలున్నారు. వీరు ముగ్గురూ ఇదివరలో మంత్రులే.

శ్రీ హర్నామ్ సింగ్, శ్రీ గోవర్ధన్ దాస్ చౌహాన్ ఇదివరలో భజన్‌లాల్ మంత్రివర్గంలో వున్నారు. శ్రీ రాజేశ్ కుమార్ శర్మ మధ్యప్రదేశ్ గవర్నరు శ్రీ టి. డి. శర్మ కుమారుడు శ్రీ వీరేంద్రసింగ్ హర్యానా యువజన కాంగ్రెస్ (ఇం) అధ్యక్షులు.

రాంసింగ్‌కు సభాపతిపదవి

కాంగ్రెస్ (ఇం)లో లిఖిత చేర్పుకోబడిన కర్నల్, రాంసింగ్‌ను అధ్యక్ష విధాన్ సభ. సభాపతిగా చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇంతకు ముందు కూడా ఈయన ఇదే పదవిలో వున్నారు. ఆయన శ్రీమతి గాంధి నాయకత్వం, కాంగ్రెస్ (ఇం) విధానాలు నట్టు పూర్తి విశ్వాసం పెంచిన్తు శ్రీమతి గాంధి పేర లేఖ వ్రాశారు ఆలేఖ ప్రతిని విలేఖరులకు శ్రీ భజన్‌లాల్ చూపించారు సభాపతి కూడా ధృవ పరిచారు.

దేవీలాల్ గవర్నరు ఎదుట పెరేడ్ చేయించిన 45 గురు శాసనసభ్యులలో ముగురు ఇప్పుడు మంత్రులయ్యారు. వారు శ్రీ బ్రిజ్ మోహన్ (లో) శ్రీ పూల్‌చంద్. శ్రీ లాల్‌సింగ్ (ఇం).

రాజీనామా చెయ్యను: గవర్నర్ ప్రకటన

రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారానంతరం విలేఖరులు గవర్నరు శ్రీ తపసేను కలుసుకుని రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. "అదేం లేదు, ఆ అవసరం ఏమిటి?" అని ఎదురు ప్రశ్నించారు. భజన్‌లాల్‌ను మంత్రివర్గనిర్మాణానికి ఆహ్వానించడం సమర్థించారు, దేవీలాల్ చెప్పుకున్న మెజారిటీ తమకు సంతృప్తి కలిగించ లేదన్నారు.

అలా ఆహ్వానించాలని కేంద్రం నుంచి వత్తిడికూడా ఏమీ రాలేదని చెప్పారు తమకు సంతృప్తి కలిగిన మీదటనే నిర్ణయం చేశామన్నారు. రాజ్‌భవన్‌లో సోమవారంనాడు జరిగిన సంఘటన దురదృష్టకర మయినదిగా వర్ణించారు. ఎవరూ ఉద్రేకపడ వద్దనికి తమవద్దకు రాలేదన్నారు.

గవర్నరుకు కులతత్వం తలెత్తనివి ఆరోపిస్తూ లోక్‌దళ్ శాసన సభ్యులు ప్రకటన చేసినట్టుగా 19 మంది కాంగ్రెస్ (ఇం) ఎం. పి. లు ఆరోపణ జేయడం నిజంగా షెడ్యూలు కులాలకు హానిచేయ డమేనని లోక్‌దళ్ తాత్కాలిక కార్యదర్శి శ్రీ రబీర్ విమర్శించారు.

అజ్ఞాతవాసం

ఇది ఇలావుండగా కాంగ్రెస్ (జె) కి చెందిన శాసన సభ్యుడు కర్నల్ రామ్‌సింగ్, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ లాల్‌సింగ్ ఇప్పటికీ తమకే మద్దతు ఇస్తున్నారని, అయితే పోలింగ్ రోజున జరిగిన కొన్ని సంఘటనలకు సంబంధించి వారి అరెస్టుకు వారంట్లు జారీ అయినందున అజ్ఞాతవాసంలో ఉన్నారు. హర్యానాలో లోక్‌దళ్ శాసనసభ పక్ష నాయకుడు శ్రీ దేవీలాల్ న్యూఢిల్లీలో పత్రికా విలేకరులకు చెప్పారు.

హర్యానా అసెంబ్లీలో ఇప్పటికీ తమకే మెజారిటీ సభ్యుల మద్దతు వున్నదని అసెంబ్లీ సమావేశం జరిగే వరకూ ఈ ఇద్దరు శాసన సభ్యులూ అజ్ఞాతవాసంలోనే వుంటారని శ్రీ దేవీలాల్ అన్నారు.

90 సీట్లున్న హర్యానా అసెంబ్లీలో 48 మంది తమ పక్షాన వున్నారని, ఒక సీటు వరితం ఇంకా ప్రకటించ వలసి వున్నదని ఆయన వివరించారు.

హర్యానా జె పి నాయకులు శ్రీ మంగళ్ సేన్, కాంగ్రెస్ (జె) నాయకుడు శ్రీ సురేంద్రసింగ్ కూడా ఈ పత్రికా గోష్ఠికి హాజరైనారు. జనతా పార్టీ శాసన సభ్యుడు శ్రీ అజ్మత్ ఖాన్ తనకు ఒక లేఖ వ్రాసా, తాను కాంగ్రెస్ (ఐ) లో చేరినట్టు ఆకాశవాణి ప్రసారం చేసిన వార్త నిజం కాదని తెలిపినట్టు శ్రీ మంగళ్ సేన్ విలేకరులకు గోష్ఠిలో ప్రకటించారు.

"తెలుగుదేశం" వారపత్రికను శ్రీ ఎన్. టి. ఆర్. ఆవిష్కరించిన సందర్భంలో తీసిన ఫోటో. శ్రీ నాదెళ్ళ భాస్కరరావును, సంపాదకుడు శ్రీ పి. సి. రాయ్‌నికూడా ఈఫోటోలో చూడవచ్చు.

మంత్రివర్గం బర్తరఫుకు ఎన్. టి. ఆర్. డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 27:

భూదురాక్రమణలపై న్యాయమూర్తి చేత విచారణ జరిపించాలని "తెలుగు దేశం" పార్టీ అధ్యక్షుడు ప్రముఖ నటుడు శ్రీ ఎన్. టి. రామారావు కోరారు. న్యాయవిచారణ సక్రమంగా విరాటం గా జరిగేటు చూడడానికి విచారణ పూర్తయేవరకు రాష్ట్ర మంత్రి వర్గాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండు చేశారు.

భూదురాక్రమణలలో ఇప్పటి మంత్రి వరంతా కొందరు మంత్రులకు సంబంధం వున్నట్లు స్పష్టమైందని, వారిని వెంటనే పదవులనుంచి తొలగించాలని గురువారం ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో శ్రీ రామారావుకోరారు తమపార్టీ అధికారంలోకివస్తే భూఅక్రమణలపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులందరిపై శిక్షాస్మృతి ప్రకారం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

ఎన్నికలలో రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెస్‌ను ఓడించడానికి భావసామ్య వ్యతకల ప్రతిపక్షాలన్నీ ఏకం కావాలని ఆయన సూచించారు. ప్రతిపక్షాల ఐక్యతకు కృషిచేస్తానా అని ప్రశ్నించగా, ప్రస్తుతం మా బలం పెంచుకొని, మా శక్తిని ఆ తర్వాత చేరికలు చేసుకొని, ఏం చెయాలో నిర్ధారణ చేసుకుంటామని అన్నారు. ఇప్పుడే ఏ నిర్ణయానికి రాలేమని ఆయన సమాధానం చెప్పారు.

ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు, తెలుగుదేశం పార్టీని, కమ్యూనిస్టు పార్టీని "తెలుగు దేశం విమర్శించడం గురించి ప్రశ్నించగా, అలా విమర్శించడం లేదని శ్రీ రామారావు చెప్పారు.

తిరుపతిలో ఈ నెల 28 న జరుగనున్న పార్టీ ద్వితీయ వర్ధంతులో పార్టీ భావికార్యక్రమాన్ని పార్టీ సమన్వయ సంఘం రూపొందిస్తుందని ఆయన అన్నారు. ఎన్నికలు వచ్చే ఎటి ఎత్తుగడలు అనుసరించాలనేది ఇంకా నిర్ణయించ లేదని చెప్పారు.

సినిమాలు

ప్రస్తుతం తాను "బందరకాసనుడు" "సింహం నవ్వింది" సినిమాలలో నటిస్తున్నానని. ఈ రెండు చిత్రాల నిర్మాణం జూన్ 10 లోగా పూర్తవుతుందని చెప్పారు. ఆ తర్వాత తాను రాష్ట్ర పర్యటన కార్యక్రమం నిర్ణయించుకుంటానని అన్నారు.

దాదాపు ఎనిమిది చిత్రాలలో నటించడానికి అంగీకరించానని. కాని ఇప్పట్లో వాటిలో నటించేది లేదని అన్నారు. అయితే వీటి చిత్రాల షూటింగ్ ఇంకా మొదలు కాలేదు. "బాక్సిఫులు" చిత్రానికి ఇంకా సెన్సార్ సర్టిఫికేట్ రాలేదని, త్వరలో రావచ్చని చెప్పారు.

'తెలుగుదేశం' పత్రిక

శ్రీ రామారావు ఈ రోజు ఉదయం "తెలుగుదేశం" రాజకీయ పత్రికను ఆవిష్కరించారు. ఈ పత్రిక తమ పార్టీ అధికార పత్రిక కాదని ఆయన స్పష్టీకరించారు.

పత్రికలు ప్రజలకు, పాలకులకు మధ్య వారధిగా పనిచేయాలని ఆయన సూచించారు. పత్రికా విలేఖరులు ప్రజాశ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారని ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగుదేశం పత్రిక తెలుగుజాతి పౌరుషాన్ని చాటి చెప్పగలదని సభకు అధ్యక్షత వహించిన తెలుగుదేశం నాయకుడు శ్రీ నాదెళ్ల భాస్కరరావు ఆశాభావం ప్రకటించారు. పత్రిక మేనేజింగ్ ఎడిటర్ శ్రీ ప్రవుల్లచంద్ర రాయ్ స్వాగతం చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ శ్రీ దేవీప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

జలంధర్ సదస్సుకు తప్పక హాజరౌతాను: మేనకాగాంధి

న్యూఢిల్లి, మే 27:

మే 29 వ తేదీన సంజయ్ గాంధి యువజనరాలీలో పాల్గొనడానికి తాను తప్పకుండా అమృత్‌సర్, జలంధర్ లకు వెళ్ళనున్నట్లు శ్రీమతి మేనకా గాంధి తెల్పారు

ఆమె ఒక ప్రకటనచేసూ వంశాలు ప్రభుత్వం ఈ సమావేశం జరుపుకోవడానికి లిఖితపూర్వకంగా అనుమతిని ఇచ్చిందని, అయినప్పటికీ తర్వాత దాని పట్టవిరుద్ధంగా నిషేధించిందని, ఇది తనకు దిగ్భ్రాంతిని కలిగినున్నదని తెల్పారు. పంజాబ్ ఐదంతాల కార్యక్రమంపట్ల వంశాలీ ప్రజలు అమితోత్సాహాన్ని చూపినూ ఉండటమే ఈ నిర్ణయానికి కారణమని. మే 29 న తాను తప్పకుండా అమృతసర్, జలంధర్ వెళ్ళనని, ఎటువంటి పరిణామాలను ఎదుర్కోవడానికైనా తాను సిద్ధమేనని శ్రీమతి మేనకా గాంధి తెల్పారు.

మే 29 వ తేదీన రాలీ తప్పకుండా జరుగుతుందని, జలంధర్ జిల్లాలో అమలులో ఉన్న నిషేధాజ్ఞలను సైతం ఉల్లంఘించి రాలీని తప్పకి జరుపుతామని జలంధర్‌లో సంజయ్ నిధార్ మంచ్ వంశాలు విభాగం అధ్యక్షుడు శ్రీ శివ కన్వర్ సింగ్ నందూ తెలియచేశారు.

ఈ రాలీలో శ్రీమతి మేనకా గాంధి ప్రసంగిస్తారు. ఆ మె సర్క్యూట్ హౌస్‌లో బస చేయడానికి జిల్లా అధికారులు అనుమతిని నిరాకరించడం పట్ల శ్రీ నందూ ఆందోళన ప్రకటించారు.

మంచ్ ప్రధాన కార్యదర్శి ఇంటిపై పోలీసులు దాడి జరిపారని కూడా ఆయన ఆరోపించారు. అయితే డెప్యూటీ కమీషనరు ఈ ఆరోపణను ఖండించారు.



గోవర్ధనరెడ్డి వ్యవహారంపై న్యాయవిచారణకు డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 27

గ్రామీణ పేట నరవరులాశాఖ మంత్రి శ్రీ పి. గోవర్ధనరెడ్డి నీతిబాహ్యమైన వ్యవహారంపై న్యాయవిచారణ జరిపించాలని రిగు యజమానుల సంఘం ముఖ్యమంత్రిని కోరింది. గ్రామీణ పేట నరవరా శాఖలో అవినీతిమూలంగా రాష్ట్రంలోని అనేక రిగ్గులు నష్టపోతాయని, మధ్యప్రదేశ్ తరహా పెట్రోయిల్ సంఘం పేర్కొన్నది.

ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని, పరిస్థితిని సరిదిద్దకపోతే ప్రధానికి విన్నవించి చేయవలసి వస్తుందని హెచ్చరించింది.

నిబంధనలు, రూల్స్‌కు "గోలీ మారో" అని మంత్రి శ్రీ గోవర్ధన్ రెడ్డి నిదుంటవలె వ్యవహరిస్తున్నారని. పరస్పర విరుద్ధమైన వత్రికా ప్రకటనలు చేస్తున్నారని రిగు యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. సుదాకర్ గురువారం ఇక్కడ విలేఖరులకు చెప్పారు తమ సంఘం చీలిపోలేదని. మంత్రి బంధువైన ఒక సభ్యుడు మాత్రమే వేరుపడాడని చెప్పారు.

శ్రీ గోవర్ధన్ రెడ్డి దురాశవల్ల, పని జరగవలసిన సమయంలో తగాదాలు ఆరంభమవుతున్నాయని, ఈలోగా ప్రజలు ఎలాగో లాగు మంచినీరు లేకుండానే తాళం వేశారని అన్నారు శ్రీ గోవర్ధన్ రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసినే పరిస్థితి జాగ్రత్తపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

మంత్రి వ్యవహారం తాము బట్టబయలు చేసిన తర్వాతే తమసంఘం పనితీరు పై మంత్రి, సుంకిబందువులైన రిగు యజమానులు ఆరోపణలు చేయడం గమనార్హమని, వారి ఆరోపణలలో సారాంశం లేదని అన్నారు. తమ సంఘానికి ఎన్నికలు జరిగాయని, గత నాలుగేళ్ళలో తొమ్మిది జనరల్ బాడీ సమావేశాలు జరిగాయని వివరించారు.

మంత్రి సోదరుడు శ్రీ ప్రేంచంద్రారెడ్డి సంఘానికి చందాగా ఇచ్చిన రు. 700 చెక్కును బ్యాంకు తిరస్కరించినప్పటికి అతనిలో సహా ఏ సభ్యుణ్ణీ సస్పెండ్ చేయలేదని. పైగా ప్రేంచంద్రారెడ్డి గతఏడాది జనవరిలో అల్ట్రాన్ కార్పొరేషనకు ఇచ్చినరు4907 చెక్కును బ్యాంకు తిరస్కరిస్తే, తమ సంఘం అతనికి తరఫున ఆ డబ్బు చెల్లించిందని శ్రీ సుధాకర్ చెప్పారు.

శ్రీ ప్రేం చంద్రారెడ్డి ఇప్పటికి సంఘానికి రు. 4907 కాని, సభ్యత్వ చందాకాని జమను చేయలేదని ఆయన ఆరోపించారు.

పెట్రోలు రద్దు చేయలేదని మంత్రి చెప్పుతున్నారు, కాని ఈ నాటికి పెండర్ ఒప్పందాలు పూర్తి కాలేదు. పని దొరకలేదు. స్వయం ఉపాధి పథకం కింద గుడు తెచ్చుకున్న వారి నుంచి మొత్తం రు. 20 లక్షలు ఇ ఎం.డి.గా వసూలు చేసి. పెండర్లను తొక్కివేశారని ఆయన ఎండించారు.

శ్రీ ప్రేంచంద్రారెడ్డికి పెండరు రిగులు వున్నాయని, ఆయన తన ఇంటోనే వుంటూందని మంత్రి అంగీకరించారు. శ్రీ ప్రేంచంద్రారెడ్డి పెండర్లలో పాల్గొనినప్పటికీ, శ్రీ గోవర్ధనరెడ్డి మంత్రి అయాక రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలలో అతనికి 35 బోర్ బావుల పని లభించింది. మంత్రి చెప్పినట్లు పని బోరులు పని కాదు అని అన్నారు.

మంత్రి తన తమ్ముడు బంధువులకు అనుచరులకు పెండర్లలో పాల్గొనినప్పటికి తక్కువాయిలో పనులు ఇవ్వడానికే లాటరీ ఎదలిని మంత్రి రద్దు చేశాడని ఆయన ఆరోపించారు. లాటరీ పద్ధతి లేకపోతే అవినీతికి అస్కారం ఏర్పడుతుందని అన్నారు.

మహారాష్ట్ర వ్యక్తిని తమ సంఘమే సూచించిందని, అయితే ఏ పద్ధతైనా క్రమంగా అనుభవానికి రావాలని అన్నారు. అక్రమపక్షపాతం. అవినీతిని నిరోధించడానికి లాటరీ పద్ధతిపై బోరింగు బావులు తవ్వేవని రిగులకు కేటాయించాలని సూచించారు.

అజ్ఞాతవాసం

ఇది ఇలావుండగా కాంగ్రెస్ (జె) కి చెందిన శాసన సభ్యుడు కర్నల్ రామ్‌సింగ్, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ లాల్‌సింగ్ ఇప్పటికీ తమకే మద్దతు ఇస్తున్నారని, అయితే పోలింగ్ రోజున జరిగిన కొన్ని సంఘటనలకు సంబంధించి వారి అరెస్టుకు వారంట్లు జారీ అయినందున అజ్ఞాతవాసంలో ఉన్నారు. హర్యానాలో లోక్‌దళ్ శాసనసభ పక్ష నాయకుడు శ్రీ దేవీలాల్ న్యూఢిల్లీలో పత్రికా విలేకరులకు చెప్పారు.

హర్యానా అసెంబ్లీలో ఇప్పటికీ తమకే మెజారిటీ సభ్యుల మద్దతు వున్నదని అసెంబ్లీ సమావేశం జరిగే వరకూ ఈ ఇద్దరు శాసన సభ్యులూ అజ్ఞాతవాసంలోనే వుంటారని శ్రీ దేవీలాల్ అన్నారు.

90 సీట్లున్న హర్యానా అసెంబ్లీలో 48 మంది తమ పక్షాన వున్నారని, ఒక సీటు వరితం ఇంకా ప్రకటించవలసి వున్నదని ఆయన వివరించారు

హర్యానా జె పి నాయకులు శ్రీ మంగళ్ సేన్, కాంగ్రెస్ (జె) నాయకుడు శ్రీ సురేంద్రసింగ్ కూడా ఈ పత్రికా గోష్ఠికి హాజరైనారు. జనతా పార్టీ శాసన సభ్యుడు శ్రీ అజ్మత్ ఖాన్ తనకు ఒక లేఖ వ్రాసా, తాను కాంగ్రెస్ (ఐ) లో చేరినట్టు ఆకాశవాణి ప్రసారం చేసిన వార్త నిజం కాదని తెలిపినట్లు శ్రీ మంగళ్ సేన్ విలేకరులకు గోష్ఠిలో ప్రకటించారు.

కలర్‌టెలివిజన్

అర్జీని బస్సులెక్కి డబ్బులు దుబారా చెయ్యొద్దుఅన్నానా?

అభివృద్ధి కార్యక్రమాల పట్ల అశ్రద్ధచూపే ఉద్యోగులపై చర్య

నిజామాబాద్, మే 27

ప్రభుత్వం గ్రామాలకి వొచ్చుతు రావాలనీ, గ్రామాలనుండే అభివృద్ధి కార్యక్రమాలు సాగుతూ వుండాలనేది తన అభిమతమని ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం అన్నారు.

ఆయన గడుకోరి గ్రామంలో అయిదు లక్షల యాభైవేల వ్యయంతో నిర్మాణమయ్యే త్రిప్పలబాగు రోడ్డును శంకుస్థాపన చేశాడు

రాష్ట్రంలో మన చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న సౌకర్యాలు మరే ఇతర రాష్ట్రాలకు ఇవ్వడం లేదనీ, కాని అధికారులు అవి [illegible] సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల ఆ కార్యక్రమాలు కుంటుపడు తున్నవనీ, నిర్లక్ష్య భావంతో పనిచేసే అధికారులను శిక్షించడానికి తాను వెనుదీయనని శ్రీ భవనం తెలిపారు.

నిజామాబాద్ జిలాలో 18 మైనర్ ఇరిగేషన్ స్కీమ్‌లు 1 కోటీ ఎనభై లక్షల రూపాయల వ్యయంతో చేపట్టామనీ ఇవి పూర్తయ్యాక ఇంకా 35 లక్షల రూపాయల వ్యయం అవసరమవుతుందనీ, వాటి విడుదల విషయంలో సత్వర చర్యలు తీసుకొంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

తర్వాత ముఖ్యమంత్రి నిజికొండ గ్రామంలో 17.75 లక్షల రూపాయలతో నిర్మితమయిన 33/11 కె. వి. సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు, అనంతరం అర్గుల్ గ్రామంలో 4 లక్షల వ్యయంతో నిర్మాణమయిన రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించారు.

పథకం రాష్ట్ర మంత్రి శ్రీ టి. బాలాగౌడ్ అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ గంగాం సందానీ. శాసన సభ్యుడు శ్రీ సంతోష్‌రెడ్డి. పార్లమెంటు సభ్యుడు శ్రీ రాంగోపాల్ రెడ్డి ప్రసంగించారు.

అభ్యుదయంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

పాకిస్థాన్ పరిష్కారంలో చిక్కులు

ఐక్యరాజ్యసమితి, మే 27:

పాకిస్థాన్ పై ఆంక్షలలో అర్జంటీనా ప్రధాన సైనిక స్థావన దళగా దూసుకు వెళ్ళడానికి బ్రిటిష్ సైన్యం సమాయత్తం అవుతుండగా మరోమూల సమీప రాజ్యపర్వ జేయర్ పెరెజ్ డి గుయోలార్ తమ శాంతి కృషిని క్రొత్తగా ప్రారంభించారు. అయితే అవి త్వరలో ఫలిస్తాయన్న ఆశ కలగడంలేదు.

భద్రతామండళ్ళ శ్రీ గుయోలార్‌ను శాంతి కృషి సాగించాలని ఆదేశ మిచ్చింది. కాని ఈ కృషిలో ఎదురయ్యే ఇబ్బందులు గురించి ఆయన మండలికి హెచ్చరిక చేశారు.

ఈ సంక్షోభంపై చర్చకు అమెరికా లండంలోని రాజ్యాల విదేశాంగ మంత్రులు వాషింగన్‌లో సమావేశమవుతున్నారు. లాటిన్ అమెరికా రాజ్యాలు అమెరికాను బ్రిటన్‌కు సహకరించ వద్దని, అర్జెంటీనాపై ఆంక్షలు ఎత్తివేయాలని కోరగలవని తెలిసింది.

ఇక 48 గంటలలోగా పాకిలాండ్స్ దీవుల రాజధాని పోర్టుస్టాన్లీని తమ సైన్యం స్వాధీన పరుచుకుంటుందని బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లండన్‌లో సూచనగా చెప్పారు.

అణుశక్తి లాబ్‌లో అగ్ని ప్రమాదం

హైదరాబాదు, మే 27

భారత ప్రభుత్వసంస్థ అటమిక్ ఎనర్జీకి చెందిన లాబరేటరీలో అగ్ని ప్రమాదం సంభవించింది.

దీప్ ప్రిజ్‌లో షాటు సర్క్యూట్ అయినందువలన ఈ అగ్నిప్రమాదం సంభవించినట్లు సీకింద్రాబాద్ అగ్నిమాపకదళం అధికారి శ్రీ నాగభూషణ రెడ్డి తెలియజేశారు.

అటమిక్ ఎనర్జీ లాబరేటరీలో పరిశోధనకు ఉపయోగించే సెల్యులాయిడ్ నెగెటివ్ ఫిల్మ్‌లు ఇందులో భద్రపరచి ఉంచారనీ, సకాలంలో మంటలను అర్పకపోతే కొవ్వొత్తుల మీదపైన ఆసక్తం సంభవించి ఉండేదని శ్రీ రెడ్డి తెలిపారు. ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. (హిందూ)

ఉత్తుత్తి బాంబు

న్యూఢిల్లీ, మే 27:

ఇక్కడి 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కార్యాలయంలో బాంబు ఉన్నట్లు టెలిఫోనులో సీఫరీ లిబరేషన్ ఆర్మీ సభ్యులెవరు ఫోను చేయడంతో పోలీసులు ఎప్పటికీ జాగ్రత్తగా చేశారు. ఈ హెచ్చరిక పట్టిదని ఇంటేలీ అక్కడ లేదని తేలింది.

సన్నబడ్డానికి నోటికి తాళం

అడుపూ అడ్డం లేకుండా పెరిగి పోయిన దేహ భారాన్ని తగ్గించుకో డానికి ఒకావిడ నోటికి తాళం వేసు కుంది.

ఈవిడ పేరు సిల్వియా మోరన్ క్రిటన్ నాటింగ్హామ్‌లో వుంటుంది. వయసు 33. మూడునెలల కొడుకు విస్కారణంగా వచ్చిపోయే సరికి మనిషుపాదె ఆ దిగులు మర్చిపో డానికి కవలీతంగా తినెయ్యడం మొదలు పెట్టింది. దాంతో ఆవిడ బరువు అచిరకాలంలో 336 పౌన్లకి పెరిగింది. ఆవిడకి పోయిన అబ్బాయికాక మరో ముగ్గురు పిల్లలు వున్నారు. వాళ్ళతో ఎప్పుడైనా షాపింగ్‌కి వెళితే జనం ఆమెను చూసి నవ్వేవారు. అంచేత పిల్లలు తల్లితో బయటికి వచ్చేవారు కాదు. ఆమె బయటికి కదలడమే మానుకుంది.

తండ్రి తగ్గిందడానికి సిల్వియా కవలీతంగా ప్రయత్నించింది. అయితే జిహ్వ చాపల్యం చంపుకో లేక పోయింది. ఎప్పటి కప్పుడు ఇవాళ్టికి తినేసి రేపటినించి తిండి తగ్గిద్దాం అనుకునేది. ఇలా బాలా కాలం గడిచింది.

ఇక లాభంలేదని డాక్టర్లను చూసింది, తిండి తగ్గించకో మన్నారు. అది ఈదిరకే మీ ధ్యానికి వచ్చాను అంది. అయితే నోరు కుట్టేస్తాం తట్టుకోగలవా అన్నారు. తట్టుకోగలను అంది. అలా పడింది నోటికి తాళం.

బరువు తగ్గిందడానికి ఇబ్బందిపెట్టాళ్ళకి డాక్టర్లిచ్చిన 3 క్రాంపులు బిగిస్తున్నారు. పై పళ్ళనీ కిందిపళ్ళనీ లోహపు ప్లేట్లతో మూసేస్తారు. ఈ రెండింటినీ బిగించేస్తారు. ఇక ఆ తరువాత నోరు విడిచి నమలడానికి వీలులేదు. పళ్ళ సందులోంచి స్ట్రాద్వారా లోపలికి పోతుంది. ద్రవాహారం పీల్చడానికి మాత్రమే వీలుంటుంది. దీనివల్ల ముఖం వికారంగా కూడా అవుతుంది. అయినా పరవాలేదంది సిల్వియా.

ఇటా క్రాంపులు బిగించడం బాధాకరంగా కూడా వుంటుంది. బిగించాక ఏడు సార్లు అది వూడి పోయింది. మళ్ళీ బిగించినప్పుడల్లా ఎంతో బాధ. బాధంతా తట్టుకున్నందుకు ఫలితం కనిపించింది. త్వరలోనే ఆమె 16 పౌన్లు తగింది. ఈ క్రాంపులు పెటుకున్న కొత్తలో ప్రాణం పోనిగి తీసేద్దామనుకుంది కానీ ఆమె 14 ఏళ్ళ కూతురు పడేమిరా ఏడ్లేదంది. తిన్తే వీళ్ళో మాట్లాడనని బెదిరించింది. ఏదయితేనేం మొత్తం మీద తగ్గలేదు. ఇప్పుడు అలవాటు పడిపోయింది, 133 పౌనకి తగ్గాలని ఈమె లక్ష్యం పెట్టుకుంది. ఈ లక్ష్యం నెరవేరేంగానే క్రాంపులు తీసిస్తారు, ఆ తరువాత కూడా డాక్టర్లు చెప్పిన ఆహారమే తింటానని. మళ్ళీ జన్మలో లావు కానని శపథం చేసింది సిల్వియా.

ద్వారకా పీఠాధిపతిగా స్వామి స్వరూపానందజీ పట్టాభిషేకం

ద్వారక, మే 27:

జామ్‌నగర్ జిల్లాలోని ద్వారకాపీఠం కొత్తశంకరాచార్యగా బదరీనాథ్‌లోని జ్యోతిర్మఠ్ శంకరాచార్యస్వామి స్వరూపానందజీ సరస్వతీ మహారాజ్ పట్టాభిషిక్తులయినారు.

ఈ పట్టాభిషేకానికి ప్రత్యేకంగా ప్రపంచం నలుమూలల నుంచి తెప్పించిన పవిత్ర జలాలతో ఆయన మూర్తాభిషేకం జరిపించారు, వోల్గా నదీ, డేన్యూబ్ నదీ, మున్నగు నదులనుంచేగాక, మరో 200 యాత్రాకేంద్రాలనుంచికూడా ఈ పవిత్ర జలాలను సేకరించారు.

శ్రీ స్వరూపానందజీ స్వాయశాస్త్రం లో, వేదవేదాంగాల్లోను మంచి ప్రవేశంగలవారు. ఆయన మధ్యప్రదేశ్‌లో జన్మించారు. 11వ ఏట ఇల్లు విడిచి తపస్సుకై బయలుదేరారు.

స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాల్గొన్నారు. 1942 లో 9 నెలలు జైలుశిక్ష అనుభవించారు. స్వామీ కరపాత్రిజీ నిర్వహించిన గోసంరక్షణ ఆందోళనలో పాల్గొని 5 సార్లు జైలుకు వెళ్ళారు.

హరిజనుల ఆలయాల సమర్పణకు స్వామీజీ ఎంతో కృషిచేశారు. బలవంతపు మత మార్పిడులను ఆయన గట్టిగా వ్యతిరేకించారు, హరిజనవాడలకు వెళ్లి మతం మార్చుకోవద్దని ఆయన వారికి నచ్చజెప్పారు కూడా.

భగవాన్ శ్రీకృష్ణుని ద్వారా నిర్మింపబడిన చారిత్రాత్మకనగరం ద్వారకలో జగద్గురు శంకరాచార్యులు శాపించిన ఈ పీఠంలో నేడు ఏర్పాటు అయిన ధార్మిక సమావేశానికి దేశంలోని నలుమూలలనుండి అనేక మంది భక్తులు, పండితులు, ఆచార్యులు, గురువులు వచ్చారు.

శృంగేరీ పీఠం శంకరాచార్యులు స్వామి అభినవ విద్యాశంకర్జీ మహారాజ్ వేద మంత్రోచ్చరణ మధ్య స్వామి స్వరూపానంద అభిషేకం జరిగింది

అభిషేకానికి ముందు స్వామి స్వరూపానంద భగవాన్ ద్వారకాధీశ్‌ను దర్శించుకొన్నారు. భగవాన్ చంద్రమతేశ్వరీ స్వామి ఆశీర్వాదాలను పొందారు. ఆయన అది శంకరాచార్యులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ మత ప్రచార కార్యక్రమాన్ని సంపూర్ణంగా చేపడతామని సంకల్పం తీసుకొన్నారు.

ఈ సందర్భంగా వేద పండితులకు దక్షిణలు వలసి ఐహికారించారు సనాతన ధర్మరక్షణ. హిందూ సంస్కృతి ధర్మశాస్త్రాల ప్రచారానికి జీవితాంతం కృషి చేస్తానని శ్రీ స్వరూపానంద తరువాత తెలిపారు. గోహత్య నిషేధం అత్యంత అవసరమనీ గోహత్య నిషేధాన్ని సాధించేందుకు ప్రయత్నంగా పోరాటం జరుపుతామని ఆయన చెప్పారు.

ద్వారకా శారదా పీఠము అత్యంత ప్రాచీనమైనది. దీనిప్రథమ ఆచార్యులు స్వామి బ్రహ్మస్వరూపాచార్యస్వామి స్వరూపానంద దీనికి 78వ ఆచార్యులు. (హి. స.)

ఆకాశవాణి, పటేల్ భవనాలలో హుంకీ బాంబుకోసం గాలింపు

న్యూఢిల్లీ, మే 27:

ఆకాశవాణి భవనంలోకి దాని ప్రక్కన వున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ భవనంలోకి మణిపూర్ ప్రజాభవియోడన వైస్యానికి చెందిన తీవ్రవాదులు దొంగదాడుగా చొరబడారని ఆ భవనాలను ప్రిల్చి వేయటానికి సన్నాహాలు చేస్తున్నారని ఒక అజ్ఞాత వ్యక్తి గతరాత్రి చేసిన ఫోన్ కాల్ పెద్ద పందలనాన్ని సృష్టించింది.

సంసద్‌మార్గ్‌లో ఈ రెండు భవనాలకూ ఎదురుగావున్న ప్రణాళికాశాఖ కార్యాలయంలోని ఒక పీఏయర్ ఉద్యోగికి ఈ ఫోన్‌కాల్ గతరాత్రి 11 గం. ప్రాంతంలో అందింది. ఆ అధికారి వెంటనే సెంట్రల్ పోలీసు కంట్రోలురూంకు ఫోన్ చేసి ఈ సమాచారం అందచేశాడు.

క్షణాలమీద ఢిల్లీ పోలీసుకు చెందిన సాయుధపటాలాలు ఆకాశవాణి, సర్దార్ పటేల్ భవనాలను చేరుకున్నాయి. భవనాలలోని వారిని బయటికి పంపి ప్రతి అంగుళాన్నీ గాలించి విడిచి పెట్టాయి. దాదాపు 4 గంటలకు పైగా గాలింపు జరిగినా ఏమీ దొరకలేదని డి.సి.పి. శ్రీ ఆర్. కె. శర్మ పత్రికల వారికి తెలియ చేశారు

ఆకాశవాణి భవన్‌లో ప్రధాన స్టూడియోలు, సర్దార్ పటేల్ భవన్‌లో కొన్ని కేంద్రమంత్రిత్వశాఖల కార్యాలయాలు వున్నాయి.

ఈ భవనాల గాలింపులో సెక్యూరిటీ సిబ్బందికి తోడ్పడటానికి సైనిక దళానికి చెందిన బాంబు నిర్వంసక బృందపు ప్రత్యేక విభాగాలు కూడ రప్పించబడ్డాయి.

ఇరాన్ శిబిరాల్లో 40 వేల ఇరాకీల నిర్బంధం

లండన్, మే 27:

సలభై వేలమంది ఇరాక్ సైనికులు తమ దేశంలోని వివిధ సైనిక శిబిరాలలో బందీలుగా వున్నారని ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది.

ఇరాన్ — ఇరాక్ మధ్య 20 నెలల క్రితం యుద్ధం ప్రారంభమైంది. నిన్న ఇరవై నెల్లలో 40 124 మంది ఇరాక్ సైనికులను తాము బందీలుగా పట్టుకున్నట్లు ఇరాన్ ప్రభుత్వ వార్తాసంస్థ శ్రీ అహ్మదీ తలుటలి టెహరాన్‌లో ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఇరాన్ దక్షిణ రాష్ట్రం ఖూజెస్తాన్ నుంచి మూడు వేలమంది ఇరాక్ ఖైదీలు మంగళవారం ఇరాన్ రాజధాని టెహరాన్‌కు రెండు లో చేరుకున్నట్లు టెహరాన్ రేడియో తెలిపింది. "సద్దామ్ నశించాలి", "అమెరికా నశించాలి" అంటూ ఇరాక్ సైనికులు నినాదాలు చేశారని ఇరాన్ మతాధికారులు, ప్రజలు వారికి నంతోషంగా స్వాగతం పలికారని రేడియో పేర్కొన్నది. ఇరాక్ అధ్యక్షుని పేరు సద్దామ్ హుస్సేన్.

కొన్ని నెలలుగా ఇరాక్ సేనల అధీనంలో వున్న తమ ఖార్రమ్ షహర్ పట్టణాన్ని ఇరాన్ సేనల కొదిరోజుల క్రితం తిరిగి స్వాధీనం చేసుకున్నాయి. ఆ సమయంలో వేలాది మంది ఇరాక్ సైనికులు బందీలుగా పట్టుబడినట్లు ఇరాన్ ప్రకటించింది. ఇలా పట్టుబడిన వారిలో కొంతమందిని మంగళవారం టెహరాన్‌కు తీసుకువచ్చారు.

బందీలుగా పట్టుబడిన పారిపోయిందనీ వుంచడానికి దాచిన్న శిబిరాలు టెహరాన్‌లో లేవని వేలాది మందిని ఇరాన్ ఇతరప్రదేశాలకు పంపుతున్నారు.

రాయలసీమ నియోజకవర్గంనుండి వల్లెమాల పోటీ

గుంటూరు, మే 27:

రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల నియోజక వర్గం నుండి డా॥ వల్లెమాల వేణుగోపాలరెడ్డి శాసన మండలికి పోటీ చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ నియోజక వర్గానికి ప్రస్తుతం జి జె సి నాయకుడు శ్రీ డి సూర్య ప్రకాశరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఈ నియోజక వర్గంలో 25 వేల మందికి పైగా వోటర్లు వున్నారు. విద్యార్థులతో పాటు డిప్లొమా హోల్డర్లు, భాషా పండితులకు వోటు హక్కు వున్నట్లు తెలిసింది

జక్కర్‌పై ఆరోపణ

న్యూఢిల్లి, మే 27:

హర్యానాలో కాంగ్రెస్ (ఐ) కి మద్దతు సంపాదించేందుకు పార్టీ ఫిరాయింపుల కోసం లోక్‌సభ స్పీకర్ శ్రీ బలరామ్ జక్కర్ ప్రయత్నిస్తారని లోక్‌దళ్ కార్యదర్శి శ్రీ సత్యపాల్ మాలిక్ ఆరోపించారు.

శ్రీ మాలిక్ ఢిల్లీలో ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యుడు కర్నల్‌రామ్‌సింగ్, ఇద్దరితో హర్యానా యం యల్ ఎ లను కాంగ్రెస్ (ఐ) లో చేర్పించేందుకు శ్రీ జక్కర్ ప్రయత్నిస్తారని చెప్పారు.

పబ్లిక్ సమావేశాలు

సాయంత్రం 6 గంటలకు శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ రచయిత శ్రీ మానికొండ సత్యనారాయణ శాస్త్రికి సన్మానం జరుగుతుంది. ఆర్థిక మంత్రి శ్రీ కోవప్రభాకరరావు శ్రీశాస్త్రి రచించిన రామాయణం (సుందరకాండ) గ్రంథాన్ని ఆవిష్కరిస్తారు. డా॥ పి తిరుమలరావు అధ్యక్షత వహిస్తారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, మే 27:

హైదరాబాద్ మార్కెట్‌లో సరుకు ఈవిధంగా వున్నాయి:

బియ్యం		
వరిమారి పాత	రు.	310.00
కొత్తబియ్యం	రు.	220.00
హంస పాత	రు.	235.00
కొత్త	రు.	210.00
పొందరా పాత	రు.	320.00
కొత్త	రు.	230.00
జొన్నలు పచ్చి	రు.	160.00
జొన్నలు—(తెల్లని)	రు.	230.00
మక్కజొన్నలు లోకల్	రు.	135.00
గసగసాలు	రు.	115.00
పప్పులు	రు.	126.00
గోధుమ బిస్కి	రు.	250.00
శనగపప్పు	రు.	240.00
పెసలు	రు.	310.00
శనగలు	రు.	290.00
కందులు	రు.	175.00
పెసరపప్పు	రు.	294.00
నువ్వులు	రు.	770 00
నువ్వుల నూనెలు పోట్టివి	రు.	310.00
పొడుగుగింజ	రు.	210.00
మిరపకాయలు		
సేలంరకం	రు.	900.00
గుడ్డిపి	రు.	550.00
ఇల్లపాయలు	రు.	48.00
వెనియాలు	రు.	550.00
పసుపు	రు.	750.00
వెల్లుల్లి నాసిరకం	రు.	230.00
నిజామాబాదీరకం	రు.	170.00
కూరగాయలు మార్కెట్టులో		10 కి.గ్రా
మిరాలపండి:		
బంగాళదుంపలు	రు.	11.00
టమాటాలు	రు.	13.00
బెండకాయలు	రు.	12.50
వంకాయలు	రు.	11.00
పచ్చిమిర్చి	రు.	13.50
పెద్దబంజి:—		
బంగాళదుంపలు	రు.	15.00
టమాటాలు	రు.	14.00
బెండకాయలు	రు.	16.00
వంకాయలు	రు.	8.00
పచ్చిమిర్చి	రు.	10.00
పబ్లిమండి—		
టమాటాలు	రు.	13.00
బెండకాయలు	రు.	16.50
వంకాయలు	రు.	9.00
పచ్చిమిర్చి	రు.	11.00
పబ్లిమార్కెట్‌లో సరుకు:—		
పచ్చిఅరటి గెల	రు.	12.00
పసరి 100		
అరాజ	రు.	60.00
రాయల్ డెలిషస్	రు.	140.00
మౌసంబి 100	రు.	20.00
పపాయా	రు.	12.00
కూరగాయిడి పండ్లు:		
డెలిషస్ 100 కి	రు.	30.00
దానిమ్మ	రు.	60.00
రాయల్	రు.	50.00
నీలం	రు.	12.00
సీతాఫలం	రు.	15.00
ద్రాక్ష అనాబిషాహి కి.	రు.	3.00
పుచ్చకాయలు	రు.	9.00

పండ, బంగారు ధరలు

బంగారం: మే 27

పండ ప్రారంభధర	రు.	2625.00
పండ ముగింపు ధర	రు.	2635.00
స్టాండర్డ్ బంగారం	రు.	1705.00
పుత్తడి ధర	రు.	1710.00
వెండి:		
ప్రారంభ ధర	రు.	563 [illegible]
ముగింపు ధర	రు.	1567.00

విజయపురి కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

నల్లగొండ, మే 27:

విజయపురి (నాగార్జునసాగర్) జిల్లా కేంద్రంగా చెయ్యాలని తాము శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ముఖ్యమంత్రిగా వున్నప్పటి నుండి కోరుతున్నామని. కాని ప్రతి ముఖ్యమంత్రి చేద్దాం అని అంటూనే కాలయాపన చేశారని విజయపురి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కె. ఆర్. కృష్ణ ఒక ప్రకటనలో ఆరోపించారు.

గుంటూరు జిల్లానుండి మాదర్లగురజాల తాలూకాను, ప్రకాశం జిల్లా నుండి ఎర్రగుంటపాలెం తాలూకాను నల్లగొండ జిల్లానుండి దేవరకొండ, నిడమనూరు తాలూకాలను కల్పి విజయపురి కేంద్రంగా జిల్లాను ఏర్పాటుచేయాలని తాము కోరుతున్నామని ఆయన తెలిపారు.

ఇటీవల నూతన తాలూకాల ఏర్పాటులో విజయపురిని తాలూకా కేంద్రంగా అడకారు సూచించినా రాజకీయ అవరోధాల వలన కిపినం తాలూకా కేంద్రంగా కూడా విజయపురి కాలేదని ఆయన అన్నారు.

రు 13 లక్షల వ్యయంతో ఉద్యాన వనాలు పార్కులు నిర్మించారని, పోషణలేక ఆ పార్కులు ఎండిపోతున్నాయని శ్రీ కృష్ణ విమర్శించారు పార్కులలో పండులుయదేచ్ఛగా తరుగుతున్నాయని ఆయన తెల్పారు, పార్కుల రక్షణకు బడెటులేదని అధికారులు చెప్పారని ఆయన పేర్కొన్నారు. వెలాను విక్రయించి, వ్యూపాయింట్ పార్కు, నిడమనూరి పార్కులలోని తోటమలీలను తొలగించారని ఆయన తెలిపారు.

నాగార్జునసాగర్‌లో వుండవలసిన డ్యామ్ అండ్ రైట్ కెనాల్ ఇంజనీరు కార్యాలయాలు 6 నెలల క్రితం హైదరాబాదుకు తరలించారని, కేవలం అధికారుల స్వార్థంవలన తరలింపు జరిగిందని, దీనివలన స్వంత భవనాలుపడిన హైదరాబాదు అద్దె భవనాలలో ఆ కార్యాలయం నడుపుట న్యాయమా: ఆర్థికి సమం చేయటం ప్రభుత్వ లక్ష్యతా అని ఆయన ప్రశ్నించారు:

శ్రీ అజిత్‌సింగ్ ఆర్.టి.సి. సంస్థ చైర్మన్‌గా వుండగా ఆర్. టి. సి. ట్రైనింగ్ కాలేజికి నాగార్జునసాగర్ అనువైనస్థలం అని నిర్ణయించి పి.డబ్ల్యు.డి. ప్రాజెక్టు ఆధారిటీస్ నుండి 12 లక్షల రూపాయల ఖర్చుతో భవనాలను తీసుకొని మరల కొన్ని లక్షలు వెచ్చించి మరమత్తు చేయించి 3 సంవత్సరాల పాటు ట్రైనింగ్ కాలేజీగా నడిపారు. ఆర్ టి సి. నుండి శ్రీ అజిత్‌సింగ్ తరలింపుతో ట్రైనింగ్ కాలేజీ నాగార్జునసాగర్ నుండి హైదరాబాదుకు తరలింపబడం జరిగిందని, హైదరాబాద్‌లో ఆర్. టి. సి. ట్రైనింగు కాలేజికి స్వంత భవనాలున్నాయా? అని ఆయన ప్రశ్నించారు.

బి. ఇ. ఇంజనీరింగు కళాశాల నిర్మాణం కొరకు సుమారు 4 లక్షలు ఖర్చుచేసి "వర్క్‌షాపు" షెడ్డు నిర్మించారు కళాశాల లేదు సాగర్‌లోనే ఏర్పాటు చేయవలసిన ఇంజనీరింగు కాలేజీని హైదరాబాదులో శాశ్వతంగా వుంచారు. ఈ తరలింపువలన నాగార్జునసాగర్ ప్రజలు నిరాశ, నిస్పృహలతో వున్నారన్నారు.

ఇది కేవలం విహారస్థలము మాత్రమే అని ప్రభుత్వం పరిగణించటం సరికాదు అని, ఎక్స్ విజయపురిలోనే సుమారు 20 వేల మంది జనాభా వున్నారని వ్యాపారస్తులు కూలీలని. చేపే ప్రతిరోజు ప్రజలున్నారని, అదనంగా ఉద్యోగులు కూడా వుంటున్నారని వారి కివిన అవసరాలు గుర్తించటంలేదని ఆయన విమర్శించారు. ఇది ఒక గ్రామపంచాయతీక్రింద లేదు. మున్సిపల్ క్రింద లేదు, అధికారుల కర్థులేని పాలనక్రింద వున్నది. ప్రజా ప్రతినిధుల పౌరసమితి ఏర్పాటుకావాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పేద ప్రకాశకం నివాసస్థలాలకై 3 సం॥ క్రితం 400 దరఖాస్తులు ప్రాజెక్టు అధికారులకు పెట్టుకొనగా నేటివరకు స్థలాలు ఇవ్వలేదు.

నాగార్జునసాగరులో ఆర్. టి సి. బస్‌స్టాండు లేదని, ప్రయాణీకులు హోల్డ్ అప్ వద్ద నిలబడి బస్‌కై ఎదురు చూడవలసి వస్తోందన్నారు. (వి)

ఇం.కాం.లోని వివిధవర్గాలమధ్య సమైక్యతాసాధనకు పయత్నాలు

న్యూఢిల్లీ, మే 26:

మిజో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఉపఎన్నికల ఫలితాలు ఇందిరాకాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి ఆందోళన కలిగించాయి. అంతర్గత కలహాలను విస్మరించి పార్టీని పటిష్ఠం చేసుకోకపోతే ప్రజల ముందుకు వెళ్ళటం సాధ్యంకాదనే భావం నాయకులలో కనిపిస్తున్నది.

చాల కాలంగా ఎదుముఖం పెదముఖంగా వున్న మాజీ ఉపప్రధాని శ్రీ దేవరాజ్ అర్స్, ఎ. ఐ. సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ వసంత దాదా పాటిల్ మహారాష్ట్రలో సంయుక్త ప్రకటనకు పూనుకోవడం, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ అర్జునసింగ్, శ్రీ వి. సి. శుక్లాలు మరింత సమైక్యతకు కృషి చేస్తామని ప్రకటించడం నాయకుల వైఖరిలోవచ్చిన మార్పుకు నిదర్శనం.

మధ్యప్రదేశ్ ఇం. కాం లో శ్రీ అర్జున్‌సింగ్, శ్రీ శుక్లాతో ప్రత్యేక వర్గాలకు నాయకత్వం వహిస్తున్నారు. శ్రీ శుక్లా మధ్యప్రదేశ్ భవన్‌లో మకాం వేసున్న శ్రీ అర్జున్‌సింగ్‌ను కలుసుకొని జబలిపూర్ ఉపఎన్నికలో పార్టీ ఓటమిని గురించి పార్టీని పటిష్ఠం చేసే పద్ధతులను గురించి చర్చించారు. ప్రతిపక్షాల సవాలును ఎదుర్కొనే విముక్తం పార్టీని పటిష్ఠం చేసే విధంగా తాము చర్చలు జరిపినట్లు శ్రీ సింగ్ ఆ తరువాత పత్రికల వారితో అన్నారు. "ప్రజలను ఆందోళన పరచుతున్న సమస్యల విషయంలో సమర్థంగా వ్యవహరించటానికి మా సమన్వయ మరింత సమైక్యతను సాధించుకుంటాం" అని శ్రీ సింగ్ శ్రీ శుక్లా ప్రకటించారు.

జబల్‌పూర్ ఉపఎన్నికలో పార్టీలో ఉదయ వర్గాల మధ్య నెలకొన్న సమైక్యత కొనసాగగలదని ఉదయ నాయకులు అన్నారు. జబల్‌పూర్ నియోజకవర్గంలో తామురొకసారి పర్యటించగలమని శ్రీ శుక్లా అన్నారు

జబల్‌పూర్‌లో పార్టీ ఓటమికి అనేక కారణాలు వుండవచ్చని అయితేపార్టీని పటిష్ఠం చేయటం తక్షణ అవసరత అని శ్రీ శుక్లా ఒక ప్రశ్నకు జవాబిచ్చారు. పార్టీ వున్నదశనవానికి పి. వి. అధ్యక్షుడు శ్రీ తివారీ చర్చలు తీసుకొగలరని శ్రీ సింగ్ వెల్లడించారు.

మహారాష్ట్రలో శ్రీ వసంత్ దాదా పాటిల్ సంయుక్త ప్రకటనకు పూనుకోవడం, సంగి, కొల్హాపూర్, సతారాలలో ఒకే వేదికపై మంచి ప్రసంగించటం పార్టీని బలీయం చేయగలవని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బాబా సాహెబ్ భోంసే కొంకాయిలో పత్రికలవారితో అన్నారు.

తనాయకుల సంయుక్త ప్రకటనవల మీరు కూడా మేలు చేకూరగలదా అని ప్రశ్నించగా శ్రీ భోంసే పార్టికి జరిగిన మేలు నాకు కూడా మేలే కదా అని జవాబిచ్చారు.

విదర్భకు చెందిన కొందరు మాజీ మంత్రులు యిటీవల శ్రీమతి గాంధీని కలుసుకున్న సందర్భంగా గురించి ప్రశ్నించగా ఆ వ్యవహారం పార్టీ స్థాయిలో పరిశీలింపబడగలదని ఆయన అన్నారు.

తాణే నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి ఓటమికి కారణం ఓటు తక్కువగా పోలుకావడమేనని అంతే కాక పెక్కు ఇం. కాం. ఓటమి కార్మికవాయకుడు శ్రీ దత్తాసామంత్ చీల్చారని ముఖ్యమంత్రి అన్నారు.

నెహ్రూకు శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, మే 27:

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 18 వ వర్ధంతి సందర్భంగా రాజ్ఘాట్ శ్రీ వీరం సంజీవరెడ్డి శాంతి వనానికి వెళ్ళి పండిట్జీ సమాధిపై పూలమాల వుంచి శ్రద్ధాంజలి ఘటించారు

ప్రధాని శ్రీమతి గాంధీ కోడలు సోనియా, మనవడు రాహుల్ మనుమరాలు ప్రియంకాతోకలిసి నెహ్రూ సమాధిని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. ఆక్కడి జరుగుతున్న వివిధ మత గ్రంథాల పారాయణను ప్రధానమంత్రి ఆలకించినట్లు విన్నారు.

నెహ్రూ సమాధివద్ద జరిగిన ప్రార్థనలలో పలువురు కేంద్ర మంత్రులు, కర్ణాటక, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు వున్నారు.

శాంతివనం నుండి ప్రధాని నేరుగా రాజ్‌ఘాట్‌కు వెళ్ళి జాతిపిత మహాత్ముని సమాధిపై పూలమాలవుంచి శ్రద్ధాంజలి ఘటించారు.

సమితి గుమాస్తాకు ఎం. ఎల్. ఎ. కవమాపణ

విజయవాడ, మే 27:

దివేవరి శాసన సభ్యుడు శ్రీ ఎ. బాబ్‌రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ గలాంసందాని, ఉపాధ్యక్షులు శ్రీ ఆదినారాయణ రెడ్డి తదితరుల సమక్షంలో నిజామాబాద్ సమితి సీనియర్ క్లర్కు శ్రీ దాదాచారికి క్షమాపణ చెప్తుతూ క్షమాపణ చెప్పుకొన్నారు.

ఈ నెల 18న స్థాయి సంఘం సమావేశం జరుగుచుండగా శ్రీ దాదాచారి పట్ల శ్రీ బాబ్‌రెడ్డి అసభ్యంగా ప్రవర్తించి తూలనాడాడని ఆరోపణ.

ఈ విషయంలో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా పరిషత్ అవరణలో సమావేశమై శ్రీ బాబ్‌రెడ్డి క్షమాపణ క్షమాపణ 26వ తారీఖున 10 30 గంటలలోగా చెప్పకోకపోతే లేదా సభలో జిల్లా అంతటా పెన్‌డౌన్ సమ్మె మొదలు పెడతామని శ్రీ బాబ్‌రెడ్డి అసభ్యంగా ప్రవర్తించి తూలనాడాడని ఆరోపణ.

ఈ విషయంలో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా పరిషత్ అవరణలో సమావేశమై శ్రీ బాబ్‌రెడ్డి క్షమాపణ క్షమాపణ 26వ తారీఖున 10 30 గంటలలోగా చెప్పకోకపోతే లేదా సభలో జిల్లా అంతటా పెన్‌డౌన్ సమ్మె మొదలు పెడతామని సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ ప్రభాకర్ రెడ్డి విలేకరులకు తెలిపారు. శ్రీ భుజంగరావు తదితరులు ఉన్నారు (హి. స)

నేరూ అధ్యక్షుడితో ప్రధాని భేటీ

న్యూఢిల్లి, మే 27:

నేరూ అధ్యక్షుడు శ్రీ హన్మంత్ డిగా బర్త్‌ను రాష్ట్రపతి భవనంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కలుసుకున్నారు. ఆయనతో ఆమె అంగబలానికి ముచ్చటించారు.

లారీ బోల్తా: 5 గురు మరణం

హైదరాబాదు, మే 27:

అనంతపురంజిల్లా రాయచోటి—మదిరి రోడ్డుపై ఒక లారీ బోల్తా కొట్టగా 5 గురు మరణించారు, 10 మంది గాయపడ్డారు. ఆ లారీ కడప జిల్లా పాతపాలెం నుంచి కడపకి కొయ్యదూలాలు మోసుకు వస్తున్నదని తెలిసింది. గాయపడిన వారు కడప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

నర్సంపేట, గూడూరు తాలూకాలలో త్రాగునీటికి కటకట: ఓంకార్

హైదరాబాదు, మే 27:

నర్సంపేట, గూడూరు తాలూకాలలో యుద్ధ ప్రాతిపదికపై వెంటనే మంచినీటి ఏర్పాటు చేయవలసి శాసన సభలో మార్క్సిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ ఎం ఓంకార్ రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

ఈ తాలూకాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడిందని, గిరిజన ప్రాంతాలలో త్రాగు నీటిఎద్దడి కలదని ఆయన చెప్పారు.

నర్సంపేట పట్టణప్రజలు గత 10 రోజులుగా నుండినీరు సప్లయిలేక దాలా ఇబ్బంది పడుతున్నారని, తూరు 3 కి.మీ దూరంలోని మాదన్నపేట టాంకునుండి మంచినీరు తెచ్చుకోవలసి వస్తున్నదన్నారు. ఇక్కడ కుండెడు నీరు రూపాయి చొప్పున విక్రయిస్తున్నట్లు తమకు తెలిసిందన్నారు.

నర్సంపేట, మహేశ్వరం, తిమ్మాపేట, మాదన్నపేట మహమ్మద్‌పురం, రాజాపల్లి, కోనపురం, ద్వారకపేట, నాగోలు నగరం, బుధిరావుపేట, చెన్నారావుపేట ప్రాంతాలలో ప్రభుత్వం పెద్దమంచినీటి పథకాలు రూపొందించిందని. కాని వాటి నిర్మాణం ఇంతవరకు చేపట్టకపోవడాన్ని ఆయన విమర్శించారు.

ఆయన ఆరోపించారు.

పారిశ్రామికంగా నోస్ సహజ వనరులు కలిగిన మన రాష్ట్రం చాలా వెనుకబడి వుండటం లోదనీయం విశాఖ ఉక్కు కర్మాగార నిర్మాణం కుంటి పడికనిడి నున్నది. అల్యూమినా ఫాక్టరీ అడుగు దొరకటంలేదు. కాకినాడ ఎరువుల కర్మాగారం ఆయోమయ పరిస్థితులలో వున్నది. మంగళగిరి కెం ఫాక్టరీ గురించి హామీలే మిగిలాయి గాని పని మాత్రం నున్నా. ఎన్నో నీలవనరులు ఖనిజములకు నిలయమైన కడప జిల్లాలో పారిశ్రామికీకరణ ప్రయత్నమే ప్రారంభం కాలేదు.

పడమటనుండి చుట్టూ పలు ప్రాంతాలలో బంగారు గనులు వున్నట్లు జియాలాజికల్ సర్వే తెలిపినా ప్రభుత్వం ఆ వైపు దృష్టి మళ్ళించక పోవటం పులివెందుల తాలూకా యాజమాన్యం కోరారు.

సమీపంలో విస్తృతంగా దొరకుతున్నా తగినన్ని సిమెంటు ఫాక్టరీలు స్థాపించక పోవడం ఎద్దుత్వ విధ్వంసానికి తార్కాణం. పులివెందుల తాలూకాలో సీసం విస్తృతంగా లభిస్తుందని కూడా తెలుస్తున్నది. ఇంకా అనేక ఖనిజాలు ఇనుము ఖనిజంకూడా లభిస్తుందని అంతేకాకుండా రాయలసీమ జిల్లాలలో అనేక ఖనిజాలు విస్తృతంగా లభించగలవని నిపుణుల అభిప్రాయం కొనసాగుతున్నది. నిర్దసంది మేలు కొని కడపలో ఉన్నతస్థాయి సాంకేతిక విద్యాలయాన్ని స్థా

గాంధీ విగ్రహం వద్ద దున్నపోతు తల

న్యూఢిల్లీ, మే 27:

స్థానిక సంజయ్ మెమోరియల్ కార్మికి విద్యాలయం దగ్గరవున్న జాతిపిత గాంధీగారి విగ్రహం క్రింద పెటిన ఒక దున్నపోతు శిరస్సును పోలీసులు కనుగొన్నారు

గాంధిగారి విగ్రహంక్రింద దున్నపోతు శిరస్సు ఎవరో పెట్టారన్న వార్త వినగానే ఆ ప్రాంత ప్రజలు ఆటుడికిపోయారు.

తాము దర్యాప్తు కొనసాగించి, ఈ దుర్మార్గాని పాడికటిన వారిని అరెస్టు చేస్తామని హామీ ఇచ్చినమీదట ప్రజలు శాంతించారు. (హి. స.)



రాపులపాలెం పడవప్రమాదంలో స్త్రీల మృతదేహాల దృశ్యాలు.

రాపులపాలెం పడవప్రమాదం నుంచి బయటపడి చికిత్స పొందుతున్న స్త్రీలు.

భూముల అమ్మకము ప్రకటన

కర్నూలు జిల్లా, బనగానపల్లె తాలుకా పలుకూరు గ్రామంలో యుండే శ్రీ రామేశ్వరస్వామి దేవస్థానమునకు సంబంధించిన షెడ్యూలు దాఖలా భూములను పలుకూరు గ్రామమునందు 9—6—82 వ తేదీ వుదయం 10 గం.లకు హిందూ దేవాదాయశాఖ హైదరాబాదు కమీషనరు వారి వుత్తర్వు మేరకు D.Dis. No. M3. 5850/81, D తేదీ: 30—3—81, కర్నూలు ఎండోమెంటు అసిస్టెంటు కమీషనరు వారి నవక్షణమున వ్రకంపంచబడును. పాల్గొనదలచినవారు, పాట 1 కి రు. 2000/—లు ధరావతి చెల్లించి పాటలో పాల్గొనవలయును. వివరాలకు బనగానపల్లి దేవస్థానం E.O. ను సంప్రదించగలరు.

వ.నెం.	సర్వే నెంబరు	ప్లాటు నెంబరు	విస్తీర్ణము	భూములున్నగ్రామము
1.	308	12	2.50	పలుకూరు
2.	309	12	1.59	

పై ప్లాట్లకు దారి ప్లాటు 1 నుండి 12 వరకు తూర్పు వైపున నుండి ఖర్చబడును.

కె సత్యనారాయణరావు,
ధర్మకర్తమండలి చైర్మను.

తేదీ: 20—5—82
పలుకూరు.

భారత తంతి తపాలా శాఖ

ఈ క్రింద తెల్పిన పనులను నిర్వహించుటకు రిజిస్టర్డ్ బిల్డింగ్ కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు ఈ క్రింది వివరముల ప్రకారం అసిస్టెంటు ఇంజనీర్ (సివి సి డబ్ల్యు) పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయము, ఆంధ్రా సర్కిల్, హైదరాబాదు—500001 చే కోరబడుచున్నవి.

1982—83 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ సర్కిల్‌లోని వివిధ జోనులకు చిల్లర పనులకు మరియు నిర్మాణపు పనులకు మరియు పోస్టల్ బిల్డింగ్‌ల నిర్వహణ.

టెండరు పత్రములు మరియు కాంట్రాక్టు నిర్దేశాల షరతులకుగాను ఒక్కొక్క జోన్‌కు టెండరుపారం ఖరీదు క్రింద రు. 20.80 లను (తిరిగి ఇవ్వబడదు) ఏదేని పోస్టాఫీసులో జమకట్టి అపై పొందిన రశీదు దాఖలుపర్చి పై తెల్పిన అధికారి కార్యాలయమునందు పొందవచ్చును. టెండరు ఫారములు ది. 7.6.82 కు మించకుండా ఏ పని దినమునైనా సా. 4 గం. వరకు స్వీకరించ చేయబడును. ఆసక్తిగల టెండరుదారులు ప్రస్తుతపు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు మరియు అనుభవం తాలూకు సర్టిఫికేటు తమ నిర్వహించిన పనుల వివరాలతోపాటు దాఖలు పర్చవలెను. టెండర్లు ది. 9—6—1982 నాడు సా. 3 గం. వరకు అందుకొనబడి అదేరోజు మ. 3.30 గం.కు తెరువబడును. ఏ విధమైన పోస్టల్ ఆలస్యములకు ఈ డిపార్టుమెంటు ఎట్టి బాధ్యత వహించదు.

ఏర్పడు ఖర్చు మరియు డిపాజిట్ వివరాలు

జోన్ నెం.	జిల్లా పేర్లు	జోన్ నెం.	జిల్లా పేర్లు
I.	ఆదిలాబాదు/కరీంనగర్	VII.	చిత్తూరు/కడప
II.	నిజామాబాదు/మెదక్	VIII.	నెల్లూరు/ప్రకాశం
III.	వరంగల్/ఖమ్మం	IX.	కృష్ణా/గుంటూరు
IV.	నల్గొండ/రంగారెడ్డి(హైదరాబాదు)	X.	తూర్పుగోదావరి/పశ్చిమ గోదావరి
V.	మహబూబ్‌నగర్	XI.	విశాఖపట్నం/విజయనగరం
VI.	కర్నూలు/అనంతపూర్	XII.	శ్రీకాకుళం.

చిల్లర మరియు నిర్మాణపు పనుల ప్రతి జోన్‌కు రు. 1,20,000/— వర్షపు నీటి విభాగం (నీటి సప్లయి మరియు శానిటరీ విభాగం):— ప్రతి జోన్‌కు రూ. 30,000/— నిర్వహణ: ప్రతి జోన్‌కు రు. 80,000. డిపాజిట్: ప్రతి జోన్‌కు రూ. 15,000/—

గమనిక: జోన్‌లను ఎట్టిపరిస్థితులలోనైనా విడదీయడం జరుగదు. davp710/(136)82

ఆంధ్రప్రదేశ్ ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

Ref. No. 735/82—R4
తేది: 14—5—1982

గ్రూప్ మేనేజర్ కార్యాలయము,
కాఫీ ప్లాంటేషన్ ప్రాజక్టు
రాఘవేంద్రనగర్.

టెండరు—కం—సేల్ నోటీసు

1981 సీజను నెంటకు సంబంధించిన షుమారు 1497 కేజీల నల్ల మిరియాలు (Black Pepper) అమ్మకమునకు ఈ క్రింది షరతుల ప్రకారం సీలువేసిన టెండర్లు గ్రూపు మేనేజర్, కాఫీ ప్లాంటేషన్ ప్రాజక్టు, ఆర్. వి. నగర్, వారిచే 8—6—1982 న తేదీనాడు సా. 2 గం.లకు లేదా అంతకుమునుందుగా తెరువబడునట్లు కోరబడుచున్నవి.

1. ప్రతి టెండరుతోపాటు ధరావతు సొమ్ము క్రింద రూ. 50/—(ఏబది రూపాయలు మాత్రం) లకు ఆంధ్ర బ్యాంకు పర్చేసుట్టంపై డిమాండు డ్రాఫ్టును విపి ఎస్ డి సి లిమిటెడ్ పేర్న పొంది జతపర్చి పంపవలెను. లేనిచో టెండరు పరిశీలించబడదు.
2. రేట్లు నల్ల మిరియాలు కేజి ఒక్కింటికి అమ్మకపు సొమ్ము లేకుండా తెలుపవలెను.
3. టెండర్లు ది. 8—6—1982 నాడు కస్టోడియన్ ఆఫ్ ఫారెస్ట్స్, కాఫీ ప్లాంటేషన్ ప్రాజక్టు, విశాఖపట్నం వారిచే ఎస్టేట్ మేనేజరు వారి కార్యాలయమున, కాఫీ క్యూరింగ్ వర్క్స్, సర్పవట్నంలో తెరువబడును లేదా వారిచే నియమింపబడిన అధికారిచే తెరువబడును.
4. అమ్మకపు రేటు ఏ హెచ్చు పాటదారుని పేర అమోదించబడెనో సదరు హెచ్చు పాటదారుడు టెండరు పూర్తి మొత్తంలో సగం మొత్తం (ధరావతు సొమ్ము భగ్నించుకొని) అదే రోజు నెంటనే చెల్లించవలెను. నిగతా సొమ్మును 4.5% అమ్మకపు పన్నులోపవే ఖరారు ఆర్డర్లు (Confrmation Orders) నమోదైన వారం రోజులలోగా చెల్లించి మిరియాలు తీసుకొనవలెను,
5. ఒకవేళ హెచ్చు టెండరు మొత్తం అంగీకరించబడని పక్షంలో అదే రోజు సా. 3 గం.లకు వారు అమ్మకము నిర్వహించబడును. దీనికై పైన 1 నుండి 4 వరకు తెల్పిన అవే షరతులు పాటింపబడును. కాని ధరావతు సొమ్ము మాత్రం సగంగా చెల్లించవలసి వుండును.
6. విజయవా పొందని పాటదారుల ధరావతు సొమ్ము అమ్మకం జరిగిన అదేరోజు వాపసు చేయబడును.
7. ఏదేని ఇతర వివరణం అవసరమైతే అమ్మకం సమయంలో తెలుపబడును.

(సం) గ్రూపు మేనేజర్
కాఫీ ప్లాంటేషన్ ప్రాజక్టు
ఆర్. వి. నగర్.

DIPR No. 311/C3/Advt-II/82

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29 Editor: S. Radha Krishna. Phones: 36992, 35867

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నోటిఫికేషన్

నెం. 25/82—83/J 2A తేది 19.5.82

డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్, స్టేషనరీ & స్టోర్ పర్చేజ్ (ప్రింటింగ్ విభాగం) కార్యాలయం, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదులో నిర్వహించబడు ఆమోదిత జాబితాలో ప్రెస్‌ల పేర్లు చేర్చుటకుగాను జంట నగరాలలోను, జిల్లా హెడ్‌క్వార్టర్లలోను, రాజమండ్రి, భీమవరం, విజయవాడ, తెనాలి, తిరుపతి, ప్రొద్దుటూరు, గుత్తి మరియు అదేవంటి పెద్ద పట్టణాలలో నెలకొనివున్న ప్రైవేట్ ప్రెస్‌ల నుండి తమ వద్దగల పరికరములకు మరియు మెషినరీ పూర్తి వివరాలు, వివిధ భాషలలో కంపోజు చేయుటానికి లభించు సౌకర్యములు, ప్రతి భాషలో కెపాసిటీ వగైరా వివరాలతో దరఖాస్తులు ఈ కార్యాలయమునకు తేది 1982 జూన్ 15 నాడు లేదా అంతకు మునుందుగా చేరునట్లు కోరబడుచున్నవి. ఈ డిపార్ట్‌మెంట్ యొక్క ఆఫీసరు చే పరిశీలింపబడి, తనికీ చేయబడిన పిదప పేర్లు చేర్చుకోబడుతాయి.

(సం) డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్,
స్టేషనరీ & స్టోర్సు పర్చేజ్ (ప్రింటింగు విభాగం)
అం. ప్ర., హైదరాబాద్.

DIPR No. 963/Advt/C2/82

దూరదర్శన్ బహుజన హితాయ — ఆంధ్రప్రదేశ్ బహుజన సుఖాయ

జూనియర్ ఇంజనీర్లు కావలెను

అన్ రిజర్వ్‌డ్ 46, ఎస్.సి. 12, ఎస్.టి. 25, మాజీ సైనికోద్యోగులు 9

జీతం స్కేలు: రు. 425—15—500—ఇబి—15—560—20—700 మరియు అనుమతింపబడు ఇతర అలవెన్సులు.

వయస్సు: తేది 1.7.1982 నాటికి 19 మరియు 27 సం. మధ్య వుండాలి.

గరిష్ట వయోపరిమితి (1) షెడ్యూల్డ్ కులం/షెడ్యూల్డ్ తెగవారికి 5 సం. వరకు (2) మాజీ సైనికోద్యోగులకు (3) డిపార్ట్‌మెంటులో అభ్యర్థులకు & ఇతర ప్రత్యేకవర్గాలకు చెందినవ్యక్తులకు అమలులోనుండన్న నిబంధనల ప్రకారం సడలింపబడును.

కనీస విద్యార్హతలు: ఒక గుర్తింపుపొందిన యూనివర్సిటీనుండి ఇంజనీరింగ్, మెకానికల్, ఎలెక్ట్రికల్, టెలి కమ్యూనికేషన్, ఎలెక్ట్రానిక్స్ లేదా రేడియో ఇంజనీరింగ్ నందు పొందిన డిగ్రీ లేదా తత్సమానమైన అర్హత లేదా

గుర్తింపబడిన యూనివర్సిటీనుండి బి.ఎస్‌సి./బి.ఎస్‌సి (ఆనర్స్) (ఫిజిక్స్ లేదా కెమిస్ట్రీలు ప్రధాన/ఎలెక్ట్రిక్/నేవిగేషనల్/అడ్వాన్సుడ్/ఆప్షనల్ సబ్జక్టులుగా కలిగి వుండి) మొత్తంమీద 60% మార్కులు పొందివుండవలెను.

గమనిక:— ఎస్.సి/ఎస్.టి.ల విషయంలో 60% మార్కుల నిబంధన సడలించబడును.

ఎన్నిక: రిక్రూట్‌మెంటు నిబంధనలకు అనుగుణంగా కేవలం డిగ్రీ పరీక్షలో పొందిన మార్కులపై ఆధారంగా ఎన్నిక జరుగును.

శిక్షణ: 12 నెలలు. ఈ కాలంలో నెలకు రూ. 210/— వంతున స్టైపండ్ ఇవ్వబడును.

సర్వీస్ నిబంధనలు: ఎన్నికైన అభ్యర్థులు డిపార్ట్‌మెంట్‌లో కనీసం 5 ఏండ్ల కాలం పనిచేయవలసిన ఒక బాండు వ్రాసి ఇవ్వవలెను. సాధారణంగా నియామకం ఆంధ్రప్రదేశ్ యొక్క పరిధిలోనే వుండును. అయితే భారత దేశంలో ఎక్కడికైననూ బదిలీ చేయబడవచ్చును.

దరఖాస్తు చేయు విధానం: సమర్పింపబడిన దరఖాస్తు ఫారములను రిక్రూట్‌మెంట్ సెక్షన్, జనరల్ మేనేజర్ కార్యాలయం, టెలి కమ్యూనికేషన్స్, 4 వ అంతస్తు, చంద్రలోక్ కాంప్లెక్స్ 111, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాదు 500003 వారి నుండి అన్ని పని రోజులలో ఉ. 11 నుండి సా. 1 గం. వరకు & సా. 2 నుండి సా. 4 గం. వరకు పొందవచ్చును. దరఖాస్తు ఫారం ఖరీదు రు. 1. (ఎస్.సి/ఎస్.టి. అభ్యర్థులు 25 పైసలు చెల్లించుటలేదు మరియు మాజీ సైనికోద్యోగులు డిస్చార్జి సర్టిఫికేట్సు దాఖలుపర్చి ఉచితంగా పొందవచ్చును.) సదరు మొత్తమును ఏదేని తపాలా కార్యాలయంలో చెల్లించి ACG-67 ఫారంలో పొందిన రసీదును దరఖాస్తు ఫారమునకై వలె ప్రాలమూలకమైన అభ్యర్థనతో పాటు జతపరచి పంపవలెను. అభ్యర్థనతోపాటు స్టాంపులుంటించని స్వంత చిరునామా గల 22.5 × 10 సెం.మీ. సైజు గల ఒక కవరును జతపర్చి పంపవలెను. మనియార్డర్లు/పోస్టల్ ఆర్డర్లు/నగదు అంగీకరించబడవు.

గమనిక:— అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏదేని ఒక ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి యందు అతని/ఆమె పేరును నమోదుచేసికొని ఉండవలెను.

భర్తీ చేసిన దరఖాస్తు ఫారములు జనరల్ మేనేజర్, టెలి కమ్యూనికేషన్స్, సికింద్రాబాదు—500003 నకు పంపవలెను. దరఖాస్తులతోపాటు ఒరిజినల్ సర్టిఫికేట్లను పంపరాదు. దరఖాస్తులు పంపు కవర్‌మీద 'Junior Engineers Recruitment" అని పెద్ద అక్షరములలో స్పష్టంగా వ్రాయవలెను.

దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది; 25 6-1982

davp 711(70)/82

సైనిక వ్యయం తగ్గింపు: వర్ధమాన దేశాలకు తోడ్పాటు

ఐక్యరాజ్యసమితి, మే 27:

సైనిక వ్యయం తగ్గింపు, ఆ మిగులు నిధులను వర్ధమాన దేశాల ఆర్థిక సాంఘికాభివృద్ధికి అంచెల వారిగా మళ్ళించడం జరగాలని నిరాయుధీకరణ గురించిన సమితి ప్రత్యేక సార్వత్రిక సమావేశానికి భారత్ సూచించింది. దీనికి సంబంధించిన ఒక వర్తాన్ని నిరాయుధీకరణ సంఘానికి సమర్పించింది.

ఈ ప్రత్యేక సమావేశం జూన్ 7న ప్రారంభమవుతుంది. 9లో ముగుస్తుంది. అణ్వాయుధ నిర్మాణ స్తంభన, సైనిక బడ్జెట కోత, ఈ సమావేశంలో చర్చకు వస్తాయి.

భారత్ సమర్పించిన వర్తంలో సైనిక వ్యయం తగ్గింపుకు వివిధ రాజ్యాలు ఏ చర్యలు తీసుకోవాలో నిర్దుష్టంగా ఈ సమావేశం చెప్పాలని సూచించ బడింది. ఈ వ్యయం 400 బిలియన్ డాలరు వుంటుందని అంచనా వేయబడింది. ఇటువంటి బడ్జెట్ తగ్గింపుకు సంబంధించిన సూత్రాలపై చర్చ ప్రారంభిస్తే ఆ చర్చ దీర్ఘకాలం, ప్రయోజన రహితంగా సాగగలదని తెలుప బడింది.

కావలెను

ఏకాంట్లుగా 30 వయస్సు, డిగ్రీ లోపు తప్పినవారు 400 పైకావాలి. అడ్రస్ ప్రాసిన పోస్టు కవర్ 'క్రాంతిపథ మేట్రిమోనియల్ బ్యూరో' గుంటూరు—1 కు పంపి ఫారం పొందుడు. పిలువబడేవారికి ఛార్జీ లివ్వబడును.

తూర్పుగోదావరిజిల్లాపరిషత్ కార్యాలయము, కాకినాడ
టెండరు నోటీసు

తూర్పు గోదావరి జిల్లాపరిషత్తు వారి యాజమాన్యములో ఉన్న ఉన్నత పాఠశాలల ఉపయోగార్థము స్టేషనరీ సామానులు సరఫరా చేయు నిమిత్తము తూర్పు గోదావరి జిల్లాపరిషత్తు జిల్లా అభివృద్ధి అధికారి వారిచే 31.5.82వ తేది సాయంకాలం గం. 3—00 ల వరకు సీలువేయబడిన టెండరు కోరబడుతున్నవి. సదరు టెండరులు జిల్లా అభివృద్ధి అధికారి వారిచేగాని, వారిచే అనుమతింపబడిన అధికారిచే గాని, అదే రోజు సాయంకాలం గం. 3—30 లకు హాజరయిన టెండరుదారుల సమక్షములో తెరువబడును. టెండరు నిబంధనలు, షరతులు తూర్పు గోదావరి జిల్లాపరిషత్తు, అసీనులో పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును. టెండరు షెడ్యూలు ది 26.5.1982 నుండి 30.5.82 వరకు జిల్లాపరిషత్తు కార్యాలయము పని చేయు వేళలందు అమ్మబడును. సదరు షెడ్యూలు ఖరీదు రు 10లు "847 లోకల్ ఫండ్ డిపాజిట్సు తూర్పు గోదావరి జిల్లాపరిషత్తు జనరల్ నిధులకు మరియు రు 0—40లు '040 జనరల్ సేల్సుటాక్సు' నిధులకు జమ చేయబడిన చలానాలు దాఖలు చేసి సదరు షెడ్యూలు పొందవచ్చును. సరఫరా చేయవలసిన స్టేషనరీ వివరములు కావలసిన మొత్తం రకము వగైరా వివరములు షెడ్యూలు నందుపొందుపరచబడును. టెండరు ధరఖాస్తు చేయువారు టెండరు ధరావతు రు. 6,000లు "847—లోకల్ ఫండ్ డిపాజిట్సు తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు జనరలు నిధులకు" కాకినాడలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ట్రెజరీ బ్రాంచి) లో చెల్లించి సదరు చలానాను టెండరు షెడ్యూలులో జతపరచి దాఖలు చేయవలెను. అట్లు చేయని టెండర్లు అనుమతించబడవు.

జిల్లా అభివృద్ధి అధికారి,
జిల్లాపరిషత్, తూర్పు గోదావరి,
కాకినాడ.

పబ్లిక్ నోటీసు

నాక్లయింటు సయ్యిదీ గౌసుద్దీన్ VS షర్ఫుద్దీన్, కరీముద్దీన్, రహీముద్దీన్ వగైరాల మధ్య హిమాయత్ నగర్ తాలూకా, నందుర్గాల్ గ్రామంలోని 632, 633, 634, 635 మరియు 586 సర్వేనెంబర్లు గల్గి వున్న 21 ఎకరాల భూమిని విక్రయానికి సంబంధించి డిక్లరేషన్‌తో పిటిషన్ మరియు హక్కు వగైరాల గురించిన దావా O.S.136/82 మున్సిఫ్ మెజిస్ట్రేటి కోర్టు & సెషన్స్ వారి వద్ద పెండింగ్‌లో వున్నది. కావున పైన తెల్పిన భూములు విషయంలో ఏ వ్యక్తియైనను ఎలాంటి లావాదేవీలు జరిపిన అది తమ సొంత బాధ్యతపైన చేసుకున్నట్లుగుండని ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

(సం) ఎస్ ఎస్ మాధవరావు
అడ్వకేటు

అకౌంటెంట్ జనరల్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్-II హైదరాబాద్
నోటిఫికేషన్

అకౌంటెంట్ జనరల్-II, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు—500476 వారి కార్యాలయమునకు చెందిన సెలెక్షన్ గ్రేడ్ ఆడిటర్ శ్రీ సి. పుల్లయ్య నకు నెం. Admn / II/ 3-46/ 125 తేది 4-8-81 నందు ఒక చార్జిమెమో జారీ చేయబడగా, దానిని ఆయన తేది 4-8-81 నాడు అందుకొన్నారు. ఆయనకు నెం. AG. II/Admn /II/ 3-46/ 80-81/ TR 378 తేది 8-9-81 గల లెటర్ ద్వారా వివరణ అధికారి నియామకం గురించి కూడా తెలియజేయ బడింది. దానిని ఆయన 24—9—81 నాడు అందుకొన్నారు. అయినప్పటికి 25.9.81, 1.10.81, 24.12.81 & 28—1—82 తేదీలలో నిర్వహించబడిన విచారణకు హాజరు కాలేదు. ఆయనకు మరొక అవకాశం ఇచ్చు ఉద్దేశ్యంతో సి. పుల్లయ్య, సెలెక్షన్ గ్రేడ్ ఆడిటర్ ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీనుండి 15 రోజుల లోగా ఈ కార్యాలయమునకు హాజరు కావాలని ఈ క్రింది సంతకంధారు తెలియజేస్తున్నారు. లేని పక్షంలో ఆయన అభ్యర్థన పై సంజాయిషి ఇవ్వడానికి యేమీ లేదని భావించి నిబంధనల ప్రకారం కేసు పరిష్కారం చేయబడును.

(సం) ఎస్ సౌందరరాజన్,
అకౌంటెంట్ జనరల్.

davp 720(3)/82

పాండిచేరి ప్రభుత్వము
సాంఘిక సంక్షేమ శాఖ
వికలాంగుల జనాభా సేకరణ
వికలాంగులకు విన్నపము

ఈ కేంద్రపాలిత ప్రాంతములోగల వికలాంగుల జనాభా సేకరణకు పాండిచేరి ప్రభుత్వము ఉద్దేశించినది.

వికలాంగులైన వ్యక్తులు తమపేర్లను తమనివాసములకు దగ్గిరలోని బాల్వాడి/అంగన్‌వాడి సెంటర్‌లో లభించు ఫారములను పూర్తి చేసి తమపేర్లు రిజిస్టరు చేసుకొనవలెను.

డైరెక్టర్
సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు.

No. Infor/4045/SE(T) Advt 82

HINDUSTAN SHIPYARD LIMITED
(A Government of India Undertaking)
VISAKHAPATNAM-530 005.

Advt. No. PD/0102/105/82

REQUIRES

ARCHITECT: One. (Unreserved). Scale of pay: Rs. 1050-50-1650. Total emoluments at the minimum of the scale at present: Rs. 1,600/-p.m. approx.

Qualifications: (i) Graduate in Architecture of J. J. School of Arts Bombay, preferably OR School of Architecture, Roorkee OR I. I. T. Kharagpur. (ii) Membership of Professional Body shall be an added qualification.

Experience: Minimum 5 years practical experience with an Architectural Firm of repute or in professional practice or in service with Private/Government/Public Sector Bodies.

Job requirement: The candidate shall have flair for interior decoration, Landscaping, Industrial Architecture, Environmental and Township Planning.

Age: Not exceeding 35 years.

Other benefits: In addition to the total emoluments inclusive of Dearness Allowance, House Rent Allowance etc., the post carries other benefits like Provident Fund, Leave Travel Concession, Gratuity, Medical Reimbursement etc., as admissible from time to time under the Company's rules.

General: (i) The age of retirement is 58 years. (ii) Candidates already in service in Government/Quasi-Government/Public Sector Undertakings/Autonomous Bodies should apply through proper channel. (iii) Those called for interview will be paid to and fro single 1st Class Railway fare by the shortest route, from the candidate's normal place of residence or the place from which the journey is actually performed, whichever is nearer to the place of interview and back to the same station. (iv) Management reserves the right not to fill up the above post, to relax qualification, experience or age or consider higher start in salary in deserving cases. (v) Those who have applied in response to our previous advertisement need not apply.

How to apply: Applications on plain paper giving complete bio-data such as Name, Date of Birth, Present and Permanent Address, Nationality, Religion and Community, Qualifications, Experience, Present Employment, Salary Drawn with break up details and salary expected, Languages known, any other information, with attested copies of certificates and testimonials should reach **The Deputy General Manager (Personnel & Administration) Hindustan Shipyard Limited, Gandhigram, Visakhapatnam-530 005, within 15 days** of release of the advertisement along with crossed Postal Order for Rs. 10.00 (Non-refundable) (Rs. 2.50 for SC/ST candidates) drawn in favour of Hindustan Shipyard Limited, Visakhapatnam-530 005.

davp 82/68

పన్ను చెల్లించేవారికి ఒక మనవి

1982—83 నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభమైనందున పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయపు/ఆస్తి పన్ను వగైరా రిటర్నులను నిర్దేశిత గడువులోగా చెల్లించవలసి వుండును. పన్ను చెల్లించువారు ఈ క్రింది వాటిని తమకు తాము పాటించినయెడల పని సులభం అవుతుంది.

1. జరిమానా మరియు వడ్డీ విధించబడకుండుటకై రిటర్నును నిర్దేశిత గడువులోగా దాఖలు పరచ వలెను.
2. రిటర్నులో తెలిపే సమాచారం సరైనదిగాను పూర్తిగాను వుండాలి. దీనివలన మీకు జరిమానా మరియు శిక్ష నడే అవకాశం ఉండదు.
3. సెల్ఫ్ అసెస్‌మెంట్ తాలూకు పన్నును ఆదాయం పన్ను/ఆస్తి పన్నుకు సంబంధించిన రిటర్న్ దాఖలు పర్చక ముందే చెల్లించాలి.
4. ఫారం నెం. ITNS 224 ను జతపరచండి. దీనిలో పాటు మీ క్రింద అసెస్‌మెంట్స్‌కు సంబంధించిన సర్టిఫికేట్స్, రిఫండ్స్, టాక్స్ క్రెడిట్స్ వగైరా పెండింగ్‌లో ఉంటే వాటి వివరాలను తెలియజేయండి.

ఆదాయపు రిటర్న్‌లో జతపరచే ITNS 224 లో సమాచార మంతా తెలుపడం మరచిపోకండి.

5. 1982—83 అసెస్‌మెంట్ సంవత్సరానికి ఉపయోగంలో ఉండే సవరించబడిన ఫారములలో ఆదాయం/ఆస్తి పన్ను తాలూకు రిటర్న్ దాఖలు పర్చేటట్లు చూడండి.

అవసరమైన సహాయం, సలహా పొందండి. పర్యే, అప్పీలు మరియు స్వీకరించ పరచుకొనే చర్యలకు గురి కాకుండా చూసుకోండి.

డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్
(రిసర్చ్, స్టాటిస్టిక్స్ & పబ్లిక్ రిలేషన్స్)
ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్
న్యూ ఢిల్లీ—110 001

davp 82/61

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. జ్యేష్ఠ శు. షష్ఠి : శుక్రవారం

1982 వ సం. మే 28, శుక్రవారం, శు. షష్ఠి : వ. 3.40, ఆశ్రేష : రా. 12.02, వర్జ్యం : వ. 1.22 మొదలు 2.54 వరకు.

1982 వ సం. మే 29 శనివారం, శు. సప్తమి : వ. 2 08, మఘ రా. 11.31, వర్జ్యం : వ. 11.46 మొదలు 1.20 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి పేయకునికి వరాయణము పరమ ధర్మపథములకెల్లన్.

[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. జ్యేష్ఠ శు. షష్ఠి శుక్రవారం

అప్పు మీద ఆంక్షలు

1982 మొదటి ఆరు నెలలలో సోవియట్ యూనియన్ 240 లక్షల టన్నుల ఆహార ధాన్యాన్ని దిగుమతి చేసుకొనగలదని అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వంవారు అంచనా వేశారు. ఇంతదాకా తాము 137 లక్షల టన్నులు దిగుమతి చేసుకున్నట్లు రష్యావారు వెల్లడించారు. ఈ రెండు దేశాల మధ్యనా ఆహార ధాన్యాల దిగుమతి విషయమయి మంతనాలు జరుగుతున్నాయి. ఈ సంవత్సరం సెప్టెంబరు చివరికి రష్యా—అమెరికాల మధ్య జరిగిన ఆహారధాన్యాల దిగుమతికి సంబంధించిన ఒప్పందం గడువు అయిపోతుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాల వద్ద ఎగుమతికి కావలసినంత ఆహార ధాన్యం ఉందిట. మొదటినుంచీ సోవియట్ యూనియన్ యొక్క ఆహార ధాన్యాల ఉత్పత్తి బాగా ఉండటం లేదు. రష్యా వారు దిగుమతులు చేసుకొనక తప్పటం లేదు. (చీనా పరిస్థితి కూడా ఇలాగే ఉంది. భారత దేశం ఎంత వెనుకబడి ఉన్నప్పటికీ ఆహార ధాన్యాల విషయంలో ఇంత ఇబ్బంది పడటం లేదని ఇక్కడివారు అప్పుడప్పుడు అంటూనే ఉంటారు.) అమెరికా పరిశ్రమల విషయంలో ఎంత అభివృద్ధి చెంది ఉందో వ్యవసాయం విషయంలోనూ అంత అభివృద్ధి చెంది ఉంది. ఆహార ధాన్యాన్ని అమ్మకాలద్వారా తమ విదేశ విధానాన్ని అమలుపరచటానికి అమెరికావారు ప్రయత్నిస్తున్నారనుకొనవచ్చు. అయితే, ఎక్కువగా పండిన ధాన్యాన్ని ఎగుమతి చెయ్యాలన్న వత్తిడి రైతుల వద్ద నుంచి వస్తూనే ఉంటుంది. అందుచేతనేకావచ్చు ఒకపక్క ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకి అప్పు ఇవ్వడంతూనే అమెరికా సంయుక్త రాష్ట్రాల వ్యవసాయశాఖ యొక్క ఉప—కార్యదర్శి (మంత్రితో సమానం) రష్యా వారు కావలస్తే అమెరికాలోని ప్రయివేటు ఆర్థిక సంస్థల వద్ద అప్పు తెచ్చుకుంటే తమకి అభ్యంతరం ఉండపోదని అన్నారు. రష్యాకి ధాన్యం అమ్మే దేశాలలో ఆర్జెంటినా ఒకటి. ఫాక్‌లాండ్స్ యుద్ధం వలన ఆర్జెంటీనా ఎగుమతులు కొంత దెబ్బ తినటంలో ఆశ్చర్యం లేదు

అభివృద్ధి చెందిన దేశాలు, వర్ధమాన దేశాలు

1981లో ప్రపంచ బాంకు వారు 189 దేశాలకి సంబంధించిన ఆర్థిక వివరాలు ప్రచురించారు. వీటి ప్రకారం 1979 లో (లెక్కలు తెలిపి వాటిని ప్రచురించబడటానికి కొంతకాలం పడుతుంది కనుక) భూగోళంమీద నివసించేవాళ్లలో సుమారు సగం మంది కలిసి ప్రపంచంలో జరిగే ఉత్పత్తిలో 5 శాతానికి మాత్రమే కారకులుగా ఉన్నారని తెలుసుకోవచ్చు. వీరి తలసరి ఉత్పత్తి విలువ సాలుకి 330 అమెరికా డాలరులకన్నా లేదుట ప్రపంచ జనాభాలో 14 శాతం వారు (తలసరి ఉత్పత్తి 7590 డాలరులు) భూగోళం మీది ఉత్పత్తిలో 58 శాతానికి కారకులు అని తెలుస్తోంది. జపాన్‌ని మినహాయిస్తే ఆసియాలో ప్రపంచంలోని జనంలో సగం మందికి పయిగా నివసిస్తున్నారు; కాని, వీరి ఉత్పత్తి ప్రపంచంలోని ఉత్పత్తిలో 7శాతం అయినా లేదు. కెనడా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండూ కలిపి ప్రపంచంలో తయారయ్యే దానిలో 25 శాతం పయిగా ఉత్పత్తి చేస్తున్నాయి. జనాభా లెక్కలు చూస్తే మాత్రం ఈ దేశాలలోని ప్రజలు ప్రపంచంలోని జనంలో పదహారవ వంతుకన్నా లేరని తెలుస్తుంది. మొత్తంమీద భూగోళంమీద కలవారికీ, లేనివారికీ మధ్య వ్యత్యాసాలు అధికం అవుతున్నాయని ఈ లెక్కలు నిరూపిస్తున్నాయి. నినాదాల కన్నా కృషి ముఖ్యం అని వేరే చెప్పనవసరం లేదు. వ్యక్తి స్వాతంత్ర్యాలు అధికంగా కల దేశాలే వారిశ్రామికోత్పత్తి, వ్యవసాయాల విషయంలో ప్రథమ స్థానాన్ని ఆక్రమిస్తున్నాయని కూడా గ్రహించాలి.

అనుమానం పై సమాధి నుండి మృతదేహం వెలికి తీత

రాజమండ్రి, మే 27 : ఇచ్చటకు 3కిలోమీటర్ల దూరంలోగల కాలేరు గ్రామంలో సుమ్మడి బుల్లెయ్య ప్రాణాపాయస్థితిలో ఇంటికి రాగా అతని కుమారుడు ఆయనను రాజమండ్రి ఆసుపత్రిలో చేర్చిన తరువాత బుల్లెయ్య మరణించడం జరిగిందని, అటు సమ్మట మృతుని శవాన్ని ఖననం చేయుట జరిగిందని కాని అతని మరణం సహజమైనది కాదని గ్రామంలో వదంతులు లేవటంతోపాటు కొందరు గ్రామస్తులు పోలీసు అధికారులకు పంపిన అర్జీలపై పోలీసులు సమాధిలోని శవ అవశేషాలను పైకి తీసి పరీక్షకు పంపబడినట్లు పోలీసు అధికారులు తెలిపారు. రాజమండ్రి డి. ఎస్. పి. శ్రీ సత్యనారాయణరావు పర్యవేక్షణలో 3వ టవున్ ఎస్. ఐ. శ్రీ వి. సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు రవాణా చార్జీలు పెంపుదల న్యాయమా ?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్రంలో రోడ్డు రవాణా చార్జీలను పెంచుతూ 13—5—82 తేదీ ఒక ప్రకటన జారీ చేసినది. ఈ పెరుగుదల రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యాన నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బస్సు చార్జీలకే కాకుండా ప్రైవేటు వ్యక్తులచే నడపబడే బస్సులకు కూడా వర్తిస్తుంది. అంటే ప్రైవేటు ఆపరేటర్లు కూడ తాము నడిపే బస్సులలో చార్జీలను పెంచవచ్చునన్నమాట.

పెరుగుదల శాతాన్ని లెక్కగట్టినట్లయితే ఆర్డినరి సర్వీసులపై 37 శాతము, ఎక్స్‌ప్రెస్ సర్వీసులపై 30 శాతము, డీలక్స్ సర్వీసులపై 25 శాతము మరియు సిటీ సర్వీసులపై 25 శాతముగా ఉంటాయి.

గతంలో ఉన్న ఆర్.టి.సి. బస్ ఛార్జీలను గనుక పరిశీలించినట్లయితే అసలు కొన్ని సం. తరబడి ఆర్‌డినరి బస్సుల చార్జీలు పెరగ లేదనియు ఒకవేళ పెరిగినా అర పైసలేక పైసా నామ మాత్రపు పెరుగుదల అనేది లేట లెల్లమవుతుంది.

ఇప్పుడు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.లో అమలులో వున్న బస్సు చార్జీలు			ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా పెరుగుదల తరువాత అమలులో వున్న చార్జీలు		
ఆర్డినరీ	8 పైసల	1కి.మీ	ఆర్డినరీ	11 పై	1 కి.మీ
ఎక్స్‌ప్రెస్	10 "	"		13 పై	"
డీలక్స్	12 "	"		15 పై	"
సిటీ కనీసచార్జి	30 "	"		40 పై	"

ఇవి ప్రకటించిన తేదీనుంచి 1 నెల తరువాత అమలులోనికి రానచ్చు

సంవత్సరము	ఆర్డినరీ	ఎక్స్‌ప్రెస్	డీలక్స్	సూపర్ డి.
1.6.72 ముందు	3.5	4.2	5	
1.6.72	4	4.75	5.75	
21.2.74	4	5	6	
10.5.74	4	5.5	6.5	8
19.6.74	5	5.5	6	8
2.11.74	5	6	—	9
1.2.75	5	6	—	8
15.4.76	5	7	—	8
1.11.77	5	6	—	8
1.5.79	5	7	—	9
26.10.79	6	7	—	9
16.6.80	6	8	—	9
1980 మరల	7.5	9.5	—	10.5
1981 లో	8	10	—	12
1982 లో పెరగబోయేది	11	13	—	15

(చట్ట ప్రకారము) ఇప్పుడున్న బస్సు రేట్లకు పెంచబోయే బస్సు రేట్లు నరీ బస్సుచార్జీలు పెరగనే లేదు. తరువాత కాలంలో అనగా 1979—1974 నుంచి 1979 వరకు అనగా దాదాపు 5 సం. కాలం ఆర్డ

పోనీ ఇతర రాష్ట్రాల బస్సు చార్జీల విషయాన్ని పరిశీలిద్దాం (మార్చి1982 వరకు)

	ఆర్డినరీ	ఎక్స్‌ప్రెస్	డీలక్స్	సిటీ
కర్నాటక	8	9	9.5	30 పై.
తమిళనాడు	7.5	7.5	9.5	"
కేరళ	6	7	10	

లాభనష్టాలు లేకుండానో నడిచిందనేది చరిత్ర చెప్పుచున్న సత్యం.

పొరుగు రాష్ట్రాల బస్సు రవాణా చార్జీల విధానాన్ని చూసిన మన రాష్ట్రంలో బస్సు చార్జీలు పైన ఉదహరించిన పొరుగు రాష్ట్రాలన్నింటికంటే ఇప్పటికే అదనంగా ఉన్నాయి. ఇక రేపు పెరగబోయే చార్జీలతో గనుక పొరుగు రాష్ట్రాల చార్జీలను పోలికే వక్కాకి నాగ లోకానికి ఉన్న తేడా కనపడుతుంది.

అదనపు భారం ఎంత పడుతుంది ?

1981—82 సం. కి తాత్కాలిక అంచనాల ప్రకారం ఆర్. టి. సి. ఆదాయం రూ. 195 కోట్లు. రేపు పెంచబోయే 37 శాతము 30 శాతము 25 శాతము 25 శాతము పెరుగుదల వలన ఆర్. టి. సి. కి ఆదనంగా సాలీనా 55 కోట్ల రూపాయల మేరకు ఆదాయం పెరుగుతుంది.

మరీ ఇక ప్రైవేటు ఆపరేటర్లకు సాలీనా 10 నుంచి 15 కోట్ల ఆదాయము పెరుగుతుంది. అంటే ఇప్పటికే అధిక ధరలతోను అధిక పన్నులతోను బ్రతుకును మోయలేక మోస్తున్న సామాన్య మానవునిపై ఈ రాష్ట్రంలో రూ. లు 70 కోట్లు అదనపు భారాన్ని రవాణా చార్జీల రూపంలో వేయటానికి ఈ ప్రభుత్వం పూనుకుంది. ఈ మోయలేని అమిత భారాన్ని సామాన్య ప్రజలపై వేయటం ప్రభుత్వానికి న్యాయమా? ఈ అమిత భారాన్ని ప్రజలు భరిస్తారా ?

ఎ. పి. ఎస్., ఆర్. టి. సి. మరియు ఆ. ప్ర. ప్రభుత్వము బస్సు చార్జీల పెంపుదలకు ఒక కుంటి సాకు చెబుతున్నారు. సంస్థకు విపరీతంగా నష్టాలు వస్తున్నాయని నష్టాలను మార్చుకోవటానికి చార్జీల పెంచటం తప్ప మరొక మార్గంలేదని అంటుంటారు.

[ఇంకా వుంది]

—దుట్టా అప్పారావు

(కోశాధికారి)

(ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్)

పగటి వేషగాండ్రు.

కూటి కోసం కోటి వేషాలు

ప్రాచీన భారతీయ సాంస్కృతికి చిహ్నాగాజాతినైపుణ్యంతో చైతన్యవంతము చేసి వారిని ఆకట్టుకొని తరువాత చాతుర్యముతో మెప్పించి ప్రశంసల పరంపరతో పాటు వారిచ్చిన కానుకలతో తమ జీవితం గడుపగలుగుచున్నారీ పగటి వేష కళాకారులు.

వీరు ఆంధ్రదేశములో, 'ఏలూరు, నిడదవోలు రాజమండ్రి, విజయవాడ, కర్నూలు మున్నగు ప్రాంతాలలో రెండు వందల కుటుంబాలకు దాటని జనాకొద్ది మంది కలరనిన నమ్మజాలరేమో !

ముఖ్యంగా పల్లెలలో కాస్త వినోదాలకు విజ్ఞానానికి నిలయాలైన మనపట్టణాలలో మకాంపెట్టి జీవనానికి ఆసక్తికరమగుపగటి వేషాలు, ముఖ్యంగా ప్రజలను రంజింపచేసే వింత విశేషాలు లంబాడీ, బుడబుక్కల భీమాంజనేయ, భట్రాజు మున్నగు వేషాలు వేసుకొని హార్మోనియం, వాద్యాలతాలతో హుషారుగా అది సరళమైన భాష్యం చెపుతూ ఇంటింటికీ పోతూ తమ చాకచాతుర్యంతో వారిని మెప్పించి, చకచకా బోకులువర్ణిస్తూ, రోజుకొక వేషంతో పది దినాలు ఆ పట్టణమంతా తిరిగి ఆ చివరి రోజున భట్రాజు వేషంతో అతి సౌమ్యంగా ఆడుకుంటూ, పాడుకుంటూ ప్రజలను రంజింప చేస్తూ జడివానలా దద్దరింప జేసి కట్నాలు వసూలు చేసుకుంటూ సమాజానికి సాంస్కృతిక స్పృహ కల్పించి అందరికీ భాష్యం చెప్పే యీ సంచార వినోద పర్యటన బృందాలు వారి జీవితాలకు మాత్రం వక్రభాష్యం కల్పించుకొనుచున్నారంటే ప్రజలకు నేటి సినిమాలపై పడే ప్రభావంచే యీప్రాచీన సాంప్రదాయకళ క్రమేపి క్షీణించుచున్నదనే చెప్పాలి.

సామాన్యంగా ఈ వృత్తిని జంగం జాతివారే చేపట్టగా వీరిలో నిరక్షరాస్యత హెచ్చుగా ప్రబలి యుండి నికృత జీవితాలు గడుపుచున్నారంటే అతిశయోక్తికాదేమో యీ కళాకారులలో నలుగురు పట్టభద్రులున్నను వారికి ఉద్యోగాలులేక ఉదర పోషణార్థం ఇదే వృత్తి చేపట్టటం గత్యంతరం లేకపోయినదని వారి నాయకుడు మిరియాల మహేశ్వరరావు వాపోయారు.

వీరికి సాహిత్యములోను సంగీతములోను సాంప్రదాయ సిద్ధమైన ప్రవేశం లేక పోయిననూ కొలదిపాటి ప్రవేశం కలిగి నిరక్షరాస్యతవలన కలిగే లేమిని కొంత వరకు నింపుకొనుచున్నారు. వీరు పలు బృందాలుగా వీడి సంవత్సరాల పాటు పలు పట్టణాలలో తిరిగి సంక్రాంతి నాటికి కొంతనిలువ చేసిన మిగులతో తమగూటికి చేరుకొని నెల దినాలుపాటు తమ కుటుంబాలతో కాలక్షేపం చేస్తూ ఉంటారు.

బొమ్మ, వ్యానం :

— ఆర్. పద్మవాభరావు

'కృష్ణా' లో చేపల పెంపకం

కృత్రిమ పద్ధతులద్వారా మేలురకము చేపవిత్తనాలను ఉత్పత్తిచేసి వాటిని 25 మి. మి. సైజువరకు పెంచి గ్రామ పంచాయతీలకు, మత్స్య సహకార సంఘాలకు, యితర వ్యక్తులకు సరఫరా చేసి తద్వారా మత్స్యపరిశ్రమ అభివృద్ధికి కృష్ణాజిల్లాలో మత్స్యసంపద అభివృద్ధిపథకం చేపట్టటం జరిగింది.

గత ఏడాది అంతానికి జిల్లాలోని వివిధ మత్స్యకేంద్రాలలో 48,47,000 చిరు చేపపిల్లలు ఉత్పత్తిచేయటంతో పాటు ఆరులక్షల చిరు చేపపిల్లలను యితర జిల్లాలనుండి దిగుమతి చేసారు. మొత్తం 64, 17,000 ఈ చేపపిల్లలను 25 మి. మి. సైజుకు పెంచి 17 42200 మేలురకం చేపపిల్లలను మత్స్య సహకారసంఘాలకు, కొల్లేరు చెరువులకు, గ్రామపంచాయతీలకు పంపిణీచేయటం తద్వారా రు. 72, 812 20 పై ఆదాయం గడించబడింది.

మత్స్య కుషీవలురకు సామాజిక ఆర్థికపరిస్థితులు మెరుగుపరుచుటకు తగినసహాయం చేసేందుకు జిల్లాలో 118 మత్స్యసహకార సంఘాలు స్థాపించారు. యింకా వీటిని స్థాపించబోతున్నారు.

నైలానుదారము పంపిణికి ప్రభుత్వం సబ్సిడీగా ఒక లక్షరూ॥ మంజూరు చేయగా ఈ సబ్సిడీతో రు 2 లక్షల విలువగల 1 904 కిలోల నైలానుదారం కొని 50శాతం, యింకా 33 1/3శాతం సబ్సిడిమీద 20 మత్స్యసహకారసంఘాల సభ్యులకు, విడిగా 90మంది మత్స్యకారులకు పంపిణీచేసారు మొత్తం 26 సహకారసంఘాలలో 1 859 సభ్యులకు 1869 కిలోల వివిధ నెంబరులుగల నైలానుదారము పంపకం చేయబడింది.

జిల్లాలో మత్స్యసంపద అభివృద్ధికి గ్రామీణ అభివృద్ధిపథకంక్రింద చెరువుల నిర్మాణమునకు రు 1,38,861 లు సబ్సిడిగా జిల్లా గ్రామీణఅభివృద్ధిసంస్థ 54 మంచినీటి చేపలపెంపకం చెరువుల నిర్మాణానికి యివ్వటం జరిగింది.

జిల్లాలో 9 మత్స్యసహకారసంఘాల అభివృద్ధికొరకు ఋణము సబ్సిడీ యింకా షేరుధనంక్రింద రు 6,34,600 లు మంజూరుకాగా 1981-82 సం॥ అంతానికి రు 3, 82, 716 లు ఖర్చు చేశారు.

వేమండ సొసైటికి ఋణము 1 65,000 రూ॥సబ్సిడీ రు 60వేలు, షేరుధనంరు75 000, మొత్తం రు 3,60,600 లు, ఖర్చుకాబడినది రు 1.86 545 లు, మూలనాడు సొసైటికి ఋణము రు 12,100 సబ్సిడీ రు 4 400, షేరుధనం రు 18,500. మొత్తం రు 35వేలుఅయితే దీనికి ఏమీ ఖర్చు చేయబడలేదు. యిబ్రహీంపట్నం సొసైటీకి రుణం రు 11,715 లు, సబ్సిడీ రు. 4 260 లు షేరుధనం 7,025,మొత్తం రు 23వేలు. ఖర్చుచేసినది రు1 53,000 లు, జగ్గయ్యపేట సొసైటీ రుణం రు 21 890 లు సబ్సిడీ రు 14 960, షేరుధనం రు59, 250, మొత్తం 96వేలు. ఖర్చుకాబడింది రు 20,145 లు. వేల్పూరుసొసైటీ షేరుధనం రు 33,800, ఖర్చు చేసినది రు 24,817లు. కపుతవరం సొసైటీకి షేరుధనం రు 22 900 ల్లో ఖర్చుఅయినది రు 21 వేలు, పెనమలూరు సొసైటీ షేరుధనం రు 29 100 లు ఖర్చుకాబడినది రు 24 042, గుడివాడసొసైటీ షేరుధనం రు 59,000 లు, ఖర్చుఅయినది రు 57867 లు పామర్రుసొసైటీ షేరుధనం రు 35 700 లు ఖర్చు కాబడినది రు 33వేలు. జిల్లాలో ఈపథకం చురుగ్గా అమలుచేయబడుతున్నది.

—పిడుగు రామలింగయ్య.

తేనెలు

పులిచెర్ల వారి శివాజి

ఆర్యా, ఆంధ్రపత్రిక (మే 23)లోని "జైభవాని జైశివాజి"లో అవురంగజేబు ఎదుటకుపోయిన శివాజివర్ణనఇలాగుంది. "శివాజి ఒక్క మారు సలాము చేసి అలంగీరు ఎదుట నిలిచాడు. మొగలు దర్బారు మర్యాద ననుసరించి మూడు మార్లువంగి సలాము చేయక నిలిచిన ఆ మహారాష్ట్ర వీరుని చూచి కొలువంతటా ఉద్గారాలు వెలువడ్డాయి."

మూడుసార్లు వంగి సలాము చేయక ఒక్కసారే (నిటారుగ కాబోలు) సలాము చేసినందువల్ల శివాజికి వచ్చిన ఘనత యేముంది కనుక ! శివాజి మానవ మాత్రులకూ, నీవలకూ, శత్రువయిన అవురంగజేబుకూ నమస్కరించడం అనేదే నియమమైతే, ఒక్కసారి సలాంచేసినందువల్ల కూడా ఆ ఘనత పోయింది కదా ! మూడు సార్లు చేయక ఒకేసారి సలాం చేసినందువల్ల సభా మర్యాద కూడా అతిక్రమించబడ్డది. కులం చెడినా సుఖం దక్కవలెనంటారు. ఇచట అదీ లేదు, ఇదీలేదు. ఇట్లు, పులిచెర్లవారి శివాజి రెంటికీ చెడ్డ రేవడ అయినాడు.

చరిత్రసంప్రదాయం రాయవిషయంలో ఏమి చెప్పుతున్నాయంటే, శివాజి అవురంగజేబు ఎదుట నిలిచి మొదటి సలాము చేసేటప్పుడు శంభు మహాదేవుని, రెండవ సారి జగదంబను, మూడవసారి తండ్రి షాహాజిని స్మరిస్తూవారి కల్పితంగా సలాం చేసినాడని చెప్పుతున్నాయి. దీనివల్ల శివాజి సభా మర్యాదను పాటించడమేకాకుండా, ఆది దంపతులకూ తండ్రికీ తన సలాములను సమర్పించినట్లు స్పష్టమవుతున్నది. ఈ శివాజి ధీరోదాత్తుడుగానూ సమయజ్ఞుడుగానూ ప్రకాశిస్తున్నాడు. తర్వాత అవురంగజేబు శివాజికివ్వవలసిన సభా మర్యాద ఈయకపోవడం వల్ల శివాజి "నేను మీ సభా మర్యాదను పాటిస్తే మీరు మాత్రం నన్ను అవమానిస్తారా, జబర్దార్" అంటూ అరంగజేబును ఎద్దేవా చేయడమూ, ఆ నెపంతో శివాజిని అవురంగజేబు బంధించడమూ, తర్వాతిఉజ్వల చరిత్ర, చారిత్రక నవలలు వ్రాసే వారు ఇట్టి చిక్కు విషయాలను గమనిస్తూ అటు చారిత్రక యాదార్థ్యమూ, ఇటు కావ్యసత్యమూ కుంటు పడకుండా వ్రాయవలెను.

సహృదయులు గమనించ ప్రార్థన.

సర్వేశ్వరాయ తిరుమలరావు, 14-150 కమలానగరు, అనంతపురం—515001.

కోరికలు

ఆర్యా ! పశ్చిమ గోదావరి జిల్లా, పోరూరుతాలూకా పాలకొల్లు-అచంటల మధ్య హైవేస్‌రోడ్ పూర్తిగా పాడయినది. అందులోను ప్రధానంగా మేమవరం దగ్గర నుండి నక్కలకాల్వ వరకు మరీ అధ్వాన్నంగా ఉన్నది.

ఆర్. టి. సి. వారు మూడు బస్‌లను నడుపుతున్నారు. మరి కొన్ని బస్‌లను నడపటానికి ప్రయత్నంలో ఉన్నారు. రోడ్డుఅధ్వాన్నపరిస్థితి కారణంగా ప్రస్తుతం నడుస్తున్న బస్‌లు కూడా ఆగిపోయే ప్రమాద మున్నది. వర్షా కాలం వచ్చే నాటికి రోడ్డు బాగు చేయక పోతే బస్‌లను నడుపలేమని ఆర్. టి. సి. నర్సాపురం డిపో మేనేజరు భీమవరము ఆర్. అండ్ బి ఎక్జిక్యూటివ్ ఇంజనీరు వారికి తెలియ జేసినారు.

అదే జరిగితే యీ చుట్టు పట్ల గ్రామాల ప్రజలు యి రూటులలో ప్రయాణికుల పరిస్థితి వర్ణించటానికి అలవికాదు.

ఆర్. అండ్ బి డిపార్టుమెంటు వారు వెంటనే కదిలి యీ క్రింది తక్షణ చర్య తీసుకోవలసిందిగా శ్రీ భీమవరం ఎగ్జిక్యూటివ్ యింజనీరువారినికోరుతున్నారు.

(1) పాలకొల్లు నుండి ఆచంటవరకూ రోడ్డు వెడల్పు చేసి కంకర వేయాలి.

(2) మేమవరం నుండి, నక్కలకాల్వ వరకు రోడ్డుకి రెండు వైపులా గోడ కట్టాలి. ఎందుచేతనంటే ప్రతి సంవత్సరం వస్తున్న వరద కారణంగా రోడ్డు రెండువైపులా దిగిపోతున్నది.

(3) దేవ కాలువకు తక్షణంవంతెన నిర్మించాలి. అక్కడ పరిస్థితి మరీ ప్రమాదంగా ఉన్నది. ఎప్పుడు బస్‌లు అక్కడ కాలువలోనికి తిరగబడి పోతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది.

(4) పెనుమదం మురుకు కాలువకు వెంటనే క్రొత్తవంతెన కట్టాలి ఉన్న వంతెన పాడై ప్రమాద పరిస్థితిలో వున్నది. చాలా యిరుకుగా కూడా ఉన్నది.

(5) పెనుమదం, ఆచంట గ్రామాలలోని వీధులు చాలా యిరుకుగా ఉన్నవి. బస్సులు అక్కడ మలుపు తిరుగుట చాలా కష్టంగా ఉన్నది. ఆ వీదులను వెంటనే వెడల్పు చేయాలి.

—కరుటూరి వీర వెంకట సత్యనారాయణ, వర్సంచి, మేమవరం, (ప.గో).

మాడూరి సమస్య

(ఈ క్రింది మాడూరిసమస్య ఎంపిన వారందరికి ఒకనెలలోజులపాటు ఆంధ్రపత్రిక పంపుతాము. సౌకర్యాన్ని బట్టి విజయవాడ, హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపుతాము. ఈ సమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి పంపాలి.)

యాస్వాడ

4000 జనాభాకల మాడూరిలో వైద్య, విద్య, గ్రంథాలయ సౌకర్యాలులేవు.

సోమిరెడ్డి మధుసూదన్ రెడ్డి, శ్రీ నారాయణరెడ్డిగారి కుమారుడు, యాస్వాడ వయా ఎలగందుల, కరీంనగరం, 505401

నందిగామలంక

ఇక్కడ అడవారికి పాయిఖానాలు లేవు.

నేతల రామారావు, నందిగామలంక' వయా తమిరిశ, (కృష్ణా)

పెద్దవడుగూరు

మాడూరికి పోలీసుస్టేషను లేదు.

ఎస్. నారాయణ, పెద్దవడుగూరు' గుత్తితాలూకా (అనంతపురం) 515405

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

7వ సర్గ

సమహేశ్వర సఖ్యేన
శ్లాఘ్యమాన స్త్వయావిభో
నిర్జితస్య మరేరోషాత్
లోకపాలో మహాబలః 5

వినిహత్వా చ యక్షఘాన్
విక్షోభ్య వినిగృహ్యాచ
త్వయాకైలాసశిఖరా
ద్విమానమిద మాహృతమ్ 6

కుబేరుడు సామాన్యుడా ? నీకు ఇష్టదైవమైన శంకరునకు అతడు ఇష్టసఖుడు అందువల్ల మానినీయుడు. పైగా అష్టదిక్పాలకులలో ఒకడు. శక్తిసామర్థ్యాలకి పెట్టిందిపేరు. అతనిబిటులు యక్షులూ అలాటివారే. వారినందరినీ కుబేరుడితోసహా యుద్ధములో చావచంపి చెవులుమూసి చెదరగొట్టి చెదరగొట్ట భంధించి బాధించి అతడి ఆధీనములోఉన్న యీ విమానాన్ని లాక్కొని వచ్చావు. అంతదూస్తూ ఉన్నారేకాని ఏ ఒక్కడూన్ను అడ్డు పడ్డాడా ?

మయేనదాన వేంద్రేణ
త్వద్భయాత్సై న్యయోచ్యతా
దుహితాదేవ భార్యార్థే
దత్తా రాక్షస మంగీవ ; 7

రక్షఃసఖీ ! నీకు భయపడి మయుడంతవాడు నీతో స్నేహంచేసుకుని విధ్యయంగా ఉండవచ్చునని మనసారాశిష్యించుకొని తన తనయను నయవినయాలతో నీకు భార్యగా ఇచ్చి బ్రతికిఉన్నాడు....

దానవేంద్రో మదుర్నామ
వీర్యోత్సిక్తో దురాసదః
విగృహ్యాన శమనీయః
కుంభీనస్యా [illegible] సహః 8

మన తోబుట్టువు కుంభీనసుడి ర్త మదుడు సామాన్యుడా ? దానవమాణిక్యం. వీర శిరోమణి. కన్నెత్తిచూడరాని తేజోవిరాజమానుడు. అంతవాడు నీకులొంగి చెప్పుచేతలలో అణగిఉండలేదా ?

[సశేషం]

28-5-1982 శుక్రవారం

శక సం. 1904 జ్యేష్ఠం— 7

* మేషం : భారీవ్యాపారమై, అదియినుమసంబంధమైనా పత్రికా ప్రకటన వ్యాసంగమైనా లాభించేదినం. చాలకాలంగా తనఖాపడిన వ్యవహారం ఈ దినం తెమిలేమార్గమున్నది.
* వృషభం : మీకు రచనావ్యాసంగం సంబంధమున్నా, రాజకీయ వ్యవహారంలో ప్రవేశమున్నా, కార్మికరంగాను శివమున్నా సదవకాశాలు లభిస్తాయి. లాభించేమార్గంఉన్నది.
* మిదునం చాలవిధాల మేలైనదినం. శ్రమిస్తే లాభదాయకమే, అనవసర ప్రస్తావనలుంటాయి, ఎక్కడికి పోకుండటం ఎంతైనామేలు. ఆరోగ్యం లోపిస్తిందేమో గమనించాలి.
* కర్కాటకం : రంగస్థల నటులకు, చిత్రరంగానుభవం గలవారికి, గ్రామపెద్దరికం సాగించేవారికి, బ్యాంకులో పనిచేసేవారికి లాభదాయకదినం.
* సింహం : ప్రణాళికానుసారం మీ కార్యక్రమం సాఫీగా జరిగిపోతుంది. ఆలోచనలు ఫలితానికిరానున్నాయి, అప్రయత్న ధనలబ్ధికి అవకాశంగల దినం.
* కన్య : గ్రహించి నడుచుకోండి. దినం ఎవిధంగా లాభదాయకంగాదు సుఖశాంతులకు లోపంకూడా ఏర్పడే దినం.
* తుల : నేలవిడచి సాముచేయరాదు దినం అనుకూలంకానపుడు, ముఖ్య విషయాలు దూరంగాడుంచాలి. శ్రమిస్తే ఏదో ఒకకార్యం సానుకూలంకాగలదు.
* వృశ్చికం : అయినవారి సంబంధం కొరకు తాపత్రయపడి, సంభాషణలు సాగించాలని చూస్తారు. ఎవిధంగా ప్రయోజనంగాని దినం. శ్రమమాత్రం మిగిలిపోతుంది.
* ధనుస్సు : కార్యానుకూలతగల దినం, మిత్రవర్గం, తెలివితేటలకు తగిన ఫలితంఅందుకోగలరు, అప్రయత్నంగా ధనాదాయంగల దినంగా భావించండి.
* మకరం : మీ ప్రయత్నాలకు విఘ్నాలురావచ్చు. అలాగని వదలకండి. సాయంకాలానికి ఏదో మేలు చేకూరనున్నదని గ్రహించండి.
* కుంభం : నిరాశతో కార్యక్రమానికి దిగబోకండి. ఉత్తమ ఫలదాయక దినం, రాజకీయంగా మేలు చేకూరగల దినం. సంఘసేవలో కొందరకు పేరు రాగలదినం.
* మీనం : మీతో సహకరించి, లాభదాయకవిషయాలను బోధించే మిత్రుల మాట వినదగినదినం. డబ్బు చేతికి అంది అవసరాలుతీరుతాయి. రాజకీయంగా కొందరకు యత్నకార్యసిద్ధి గలదు.

విద్వాన్ కోటుసత్యరంగయ్యశాస్త్రి

[నిన్నటి సంచిక తరువాయి]

65

రామ్‌సింగ్ ఏదోమాట్లాడబోయాడు. కాని శివాజీ కళ్ళలోని తీక్షత, సముద్ర గంభీరముద్ర మూకాక నోరు మూతబడింది.

"అలాగే రాజా సాహెబ్!" అంటూ అక్కడి నుండి కోటదిక్కుగా వెళ్ళాడు.

ఇప్పుడు విడిదిలో శివాజీ, శంభాజీలు గాక హీరాజీ ఫర్జంద్, నిరాజి, రఘునాథ్, త్రయంబక్ సోన్‌దేవ్, మదారి మెహతర్ మాత్రమే ఉన్నారు.

స్వరాజ్య సైనికులు, తానాజీ, యశాజీ లేని ఆ తావు అంతా చాలా వెలితిగా కనిపింది. వారు విహరించబోయే స్వరాజ్య భూఖండం, పీల్చబోయే స్వేచ్ఛా వాయువులు తలపుకువచ్చి అందరూ ఓ క్షణకాలం నిట్టూర్పు విడిచారు.

ఆ రాత్రి వారెవ్వరూ నిద్రపోలేదు.

దీర్ఘాలోచన చేస్తూనే కళ్ళు మూసివున్న శివాజీ తెల్లవారుఝామున "జై భవానీ" అంటూ దిగ్గున లేచి కూచున్నాడు. అందరూ ఆత్రుతగా అతని చుట్టూ చేరారు.

వారికి భవానీమాత ఆదేశం ఏమిటో మిక్కిలి రహస్యంగా విపులీకరించాడు శివరాయుడు,

అల్ హమ్దులిల్లాహి రబ్బిల్ ఆలమీన్

అప్పుడే శ్రావణమాసం సగాన పడింది. మంచి వర్షాలే కురిశాయి. రెండురోజుల్లో ముసురుపట్టి నేడు ఉదయాన్నే వెలిసింది.

రామ్‌సింగ్ భవనం చుట్టూ కాపలా ఏర్పాట్లు ఏమీ తగ్గనేలేదు రామ్ సింగ్ మాత్రం పొదుపాకాక తాను ఇచ్చిన హామీని ఉపసంహరించుకున్నాడు. అందుకే అతడు శివాజీ సన్నిధికి రాకపోతలు తగ్గించివేశాడు. అయినప్పటికీ భవనం లోపలి భాగంలో తేజసింగ్, సుఖదేవ్ వంటి రసపుత్రులు మాత్రం నిరంతరం కనుగలిగి ఉంటున్నారు. వారి ఉనికిలోని అంతరార్థం ఏమిటో మరాఠీలకు తెలుసు. మొగల్ సర్దార్లు ఏ క్షణంలోనైనా విద్రోహ చర్యకు తలపడి శివాజీని అంతమొందించకుండా వారు సర్వదా జాగరూకులై ఉంటున్నారు.

ఈ నడుమనే శివాజీ ఆరోగ్యం చెడిపోయిందన్న కబురు ఆగ్రా అంతటా వ్యాపించింది. స్వేచ్ఛావిహంగంగా కొండకోనల్లో హాయిగా విహరించే స్వాతంత్ర్య యోధుడికి ఇప్పటికి రెండు నెలలుగా నిర్బంధం! ఎప్పుడు విడుదలో తెలియదు. అసలు విడుదల అంటూ ఉంటుందో లేదో తెలియదు. ఇక ఆరోగ్యం చెడిపోక ఏం చేస్తుంది!

రనుపుత్రుల్లో జస్వంతసింగ్ రాఠోడ్ తప్ప తక్కిన వారందరి హృదయాల్లోనూ శివాజీపై అంతులేని సానుభూతి పెల్లుబుకుతోంది.

మిటమధ్యాహ్నమైంది.

మదారి మెహతర్ శివాజీ విడిదినుండి వెలుపలిద్వారం వైపుకు నడిచి వస్తున్నాడు. అతడొక మహమ్మదీయుడు. శివాజీకి నమ్మినబంటు. ఇరవై ఏళ్ళు నిండీ నిండని పరువంలోనే రాజా శివాజీ వెంట ఆగ్రాకు వచ్చాడు. రాజుగారింటికి రెప్పలా కాచుకొని సేవిస్తున్నాడు.

ద్వారం సమీపించి అటూ ఇటూ చూస్తూ "పళ్ళూ మిఠాయీలూ వగైరా ఇంకా రాలేదా?" అన్నాడు.

"లేదు మదారి భాయ్! వస్తూ ఉంటాయి" అన్నాడు ద్వారపాలకుడైన మొగల్ సిపాయి. సాటి ముస్లిం అయిన మదారి మెహతర్‌పై అతనికి అంతులేని అభిమానం. ఒక హిందూరాజుపై మదారి ప్రదర్శించే భక్తి విశ్వాసాలు మొగల్ సిపాయీ అందరికీ ఆశ్చర్యం కలిగిస్తున్నాయి.

అయితే మతాల ప్రసక్తి ఎత్తితే మదారి మండిపడతాడు.

'పళ్ళు తట్టలింకా రాలేదు. అవతల రాజావారి పూజలకి ఆలస్యమవుతుంది" అంటూ వీధిమొగిన దృష్టిసారించి తెగవినుక్కున్నాడు మదారి

"రాజాసాహెబ్ జబ్బెలావుంది భాయ్!"

'ఈమధ్య తగ్గుముఖంపట్టింది. కాని మళ్ళీ ఈరోజు కొంచెం మోపుగానే ఉంది"

మొగలాయీ సిపాయి కళవళపాటు ప్రకటిస్తూ "అల్లా రాజా సాహెబ్ ఆరోగ్యాన్ని కాపాడుగాక!" అన్నాడు.

మదారి ముఖం ఈ మాటలతో ప్రసన్నం అయిపోయింది. మొగల్ సిపాయి భుజం తట్టాడు.

"షుక్రియా! అల్లా ఎన్నో ఆపదల నుండి మా రాజా సాహెబును రక్షించాడు. దీనినుండి కూడా రక్షించగలడు"

వారిద్దరూ శివాజీ ధైర్యసాహసాలను గూర్చి తనివిలేరా ముచ్చటించుకుంటూ ఉండగానే ఎనిమిదిమంది బలిష్ఠులైన వ్యక్తులు ద్వారదేశం దగ్గరకువచ్చి నిలిచారు.

మూతవేసిన పెద్ద జల్లను త్రాళ్ళతో నడిమికివేసి బిగించికట్టిన లావుపాటి కొడవైన దండెను చెరొక వైపున ఇద్దరేసి భుజానవేసుకుని ఉన్నారు. అలా ఎనిమిదిమందీ నాలుగు జల్లల్ని మోస్తున్నారు.

ఆ జల్లల నిండుగా పండ్లూ, పూలూ, మిఠాయీలూ ఉన్నాయి.

'భాయ్! త్వరగా సోదా చెయ్యండి. ఇప్పటికే వేళైంది." అంటూ తొందరించాడు మదారి మెహతర్.

"నెల రోజుల్నుంచీ చూస్తూనే ఉన్నాంగా. ఏమి అక్కర్లేదు పోనివ్వు భాయ్" అన్నాడు వారా చౌకిదార్లయిన మొగల్ సిపాయీలూ.

వెంటనే ఓ జల్లలోంచి మిఠాయి దోసిళ్ళతో తీసి సిపాయీలందరికీ పంచిపెట్టాడు మదారి మెహతర్.

ఇంకా వుంది



శ్రీ శ్రీ స్వామి చిదానంద మహారాజ వారు దివ్యజీవన సంఘం, విజయనగరం బ్రాంచినకు విచ్చేసి శ్రీ శ్రీ స్వామి శివానందమహారాజ్ హృషికేశవారి చిత్రపటమును అమర్చి ఆవిష్కరించిరి. చిత్రకారులు డా॥ నేమానికృష్ణమూర్తి పూలమాలాలంకృతులు ఆంధ్రా యూనివర్సిటీ ని ఈ సందర్భమున శాలువతో శ్రీ స్వామి చిదానందమహారాజువారు సన్మానించిరి.

'ద్రావిడ కళగం' ఉద్యమంపై తమిళ సినీమా ప్రభావం

ఎమ్. జి. ఆర్.

ఎం. కె.) పుట్టింది.

రాబర్ట్ హార్డ్‌గ్రేవ్, ప్రస్తుతం టెక్సస్ యూనివర్సిటీలో గవర్నమెంట్, పొలిటికల్ సైన్స్‌లో ప్రొఫెసరుగా ఉన్నారు. 1950 లో ఈ యూనివర్సిటీలో ఈయన విద్యార్థిగా ఉన్నప్పుడే భారతదేశాన్ని గురించిన కోర్సులో ఈయన చేరారు. ఇండియా సందర్శించి, ఇక్కడి సాంఘిక, రాజకీయ పరిస్థితులను ప్రత్యక్షంగా అవగాహన చేసుకోవాలన్న ఆసక్తి ఆయనకు కలిగింది.

1960 లో, రోటరీ క్లబ్బు స్కాలర్‌షిప్‌పై ఈయన ఆరు మాసాలు మదరాసులోనూ, మరి ఆరుమాసాలు ఢిల్లీలోనూ గడిపారు. మళ్ళీ 1964లో తమిళనాడులోని నాడార్ కులస్థుల సాంఘిక, రాజకీయ అంశాలపై పి. హెచ్. డి. చేయాలన్న కోర్కెతో తిరిగి మదరాసు వచ్చారీయన. 1969 లో "ది నాడార్స్ ఆఫ్ తమిళనాడు" అనే ఈయన పరిశోధన గ్రంథం ప్రచురితమైంది.

"1960 లో డి. ఎం. కె. పార్టీ పట్ల నాకు ఆసక్తి ఏర్పడింది. వెంటనే ఆ పార్టీకి సంబంధించిన సమాచార సేకరణ ప్రారంభించాను. ఆ పార్టీ ప్రముఖులతో గోష్ఠులు జరిపాను. తరువాత 1965 లో "ద్రావిడ ఉద్యమం" అనే పేరుతో సిద్ధాంత రచన చేశాను. ఇది నా ఎం. ఏ. థీసిస్‌కి ఉపయోగపడింది" అని చెప్పారాయన.

డి. ఎం. కె., ద్రావిడ ఉద్యమం గురించిన ఒక సమగ్ర గ్రంథం ఇది. 1967 లో డి. ఎం. కె. అధికారం చేజిక్కించుకొనటానికి ముందు కొన్ని సంవత్సరాల క్రితమే ఈయన ఈ గ్రంథ రచనకు పూనుకొన్నారు.

"ఈ ఉద్యమం పట్ల నాలో ఏర్పడిన అభిరుచి కారణంగానే, రాజకీయాలపై సినీమాల ప్రభావం ఎంత మాత్రం ఉన్నదనే అంశాన్ని తరచి చూడాలని నేను ప్రయత్నించాను" అని అన్నారు హార్డ్‌గ్రేవ్. డి. ఎం. కె. స్థాపకుడు, నాయకుడు అగు సి. ఎన్. అణ్ణాదురై సినీమా రచయిత, డైరెక్టరు కూడా. 1967 లో డి. ఎం. కె. తమిళనాడులో తొలిసారిగా అధికారంలోనికి వచ్చినప్పుడు, ఈయనే ఆ పార్టీ తరపున తొలి ముఖ్యమంత్రి అయినారు. ఈయన ఆకాలమరణానంతరం, ఎం. కరుణానిధి ముఖ్యమంత్రి పదవికి ఎన్నికైనారు. ఈయన కూడా సినీమా రచయిత, డైరెక్టరు. ప్రఖ్యాత తమిళసినిమా నటుడు శివాజీ గనేశన్ 1950 లో డి.ఎం.కె. పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొనేవారు. "ఈ పార్టీ తమిళ సినీమా రంగంలో ప్రముఖ భూమికి నిర్వహించిన కారణంగానే, తమిళనాడు రాజకీయాలపై తమిళ సినీమా ప్రభావాన్ని గురించి పరిశోధించాలన్న ఆసక్తి నాకు కలిగింది" అని చెప్పారు హార్డ్‌గ్రేవ్.

"తమిళ సినీమాలలో ఏదో విధంగా రాజకీయ అంశాలు చోటు చేసుకొంటూనేఉన్నాయి. ఆ మాటకు వస్తే, 1930 లో బ్రిటిష్‌వారి పరిపాలనలో కూడా సినిమాలలో రాజకీయపు వాసన లేకపోలేదు. ఉదాహరణకు, ఒక సినిమా సెట్టులో గోడపై గాంధిజీ చిత్రంపై ఉన్న కేలెండరును తగిలించటం జరుగుతుంది. గాంధిజీ చిత్రాన్ని సినీమాలో అలా చూపించుటం ఎందుకో దాని డైరెక్టరుకూ తెలుసూ, ఆ సినీమా ప్రేక్షకులూ అర్థం చేసుకోగలరు. అప్పటి జాతీయ కాంగ్రెసు సందేశాన్ని ఆ విధంగా ప్రేక్షకుల వద్దకు తీసుకు వెళ్ళటం, ఆ సినిమా తీసినవారి లక్ష్యం" అంటూరాయన.

నాటకాలలో కూడా ద్రావిడ ఉద్యమ సందేశాన్ని తమిళనాడులో మారుమూలలకు సైతం గొనిపోవటం జరిగింది. ఇలాంటి నాటక బృందాలు తమిళనాడు అంతటా పర్యటిస్తూ ఉండేవి. దీని కంతటికీ ప్రేరణ సంఘ సంస్కరణ ఉద్యమ నాయకుడు ఇ. వి. రామస్వామి నాయకర్. 1920 లో జాతీయ కాంగ్రెసునుంచి బయటికి వచ్చిన తరువాత ఈయన ద్రావిడుల ఉన్నతికి, సాంఘిక సంస్కరణకు ఒక గొప్ప ఉద్యమం ప్రారంభించాడు. దీని పేరు "ఆత్మ గౌరవ" (సెల్ఫ్ రెస్పెక్ట్) ఉద్యమం. దీన్నే "ద్రావిడఆత్మగౌరవం" అన్నారు. పైదేవ కర్మ క్రతువులలో సాంప్రదాయక పురోహితులను తొలగించటం ఈ ఉద్యమంలో ఒకభాగం. సంఘమీద ఆధిపత్యం వహిస్తున్న పురోహిత వర్గంనుంచి సామాన్య ప్రజలకు విముక్తి కల్పించాలనేది ఇ.వి.ఆర్. లక్ష్యం. ఈయన్ను 'తందై పెరియార్' అని ముద్దులు ప్రేమతో పిలుచుకొనేవారు.

నాయకర్, కుల వ్యవస్థకు వ్యతిరేకి. ఆయన అంతర్వర్ణ సాంఘిక సదస్సులను ఏర్పాటు చేశాడు. వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. ఇంకా పలు సంస్కరణలను ప్రతిపాదించాడు. "అన్నిటికంటే ప్రేమ్మెనది, అప్పట్లో, అంతర్వర్ణ వివాహాలు ప్రోత్సహించటం" అని అన్నారు హార్డ్‌గ్రేవ్. "ఆత్మ గౌరవ వివాహాలు జరగాలన్నా రాయన. "అంటే పురోహితులతో ప్రమేయం లేని పెళ్ళిళ్ళు, వరకట్నాలు లేని వివాహాలు. 1920లో ఈ ఉద్యమం ప్రజాదరణ పొందింది. 1930 లో ఈ ఉద్యమం తమిళనాడులో మరింత ప్రాముఖ్యత సంతరించుకొన్నది" అని చెప్పారు హార్డ్‌గ్రేవ్. 1957 సార్వత్రికఎన్నికల నాటికి డి. ఎం. కె. పూర్తిగా ఎన్నికల పోరాటంలో నిమగ్నమైంది. ఫలితంగా, ఆ పార్టీదోరణిలో కొంతమార్పు వచ్చింది. సాంఘిక విషయాలలో అనుసరిస్తూ వచ్చిన ఉగ్రవాదంలో కొంత మార్పువచ్చింది. దాతి మారింది. సాంఘిక విషయాలకు బదులు చారిత్రక అంశాలకు, ద్రావిడ సంస్కృతి ఉద్ధీపనకు ప్రాధాన్యత నివ్వటం ప్రారంభమైంది. తమిళం, ద్రావిడం అనే అంశాలను ముందు వరుసన నిలబెట్టారు. సంఘ సంస్కరణలను వెనకు నెట్టి తమిళ జాతీయతను ముందుకు తెచ్చారు.

ఎన్. టి. ఆర్.

తమిళనాయకుల ఆకర్షణ శక్తి గురించి హార్డ్‌గ్రేవ్ ఇలా అంటారు: "నేను వందలాది సినీ అభిమానులతో మాట్లాడాను. ఎం. జి. ఆర్. అభిమాని ఒకరు ఆయన చిత్రాన్ని 31 సార్లు చూశాడట. ఎం. జి. ఆర్. సినీమా విడుదలనాడు ఒక పెద్ద తిరునాళ్లజరుపుకుంటారు. ఆ నటుడు రాజకీయ రంగప్రవేశంతో ఈ అభిమాన సంఘాలన్నీ పార్టీ శాఖలుగా మారిపోయాయి. ఈ అభిమానులందరూ ఎం. జి. ఆర్. పార్టీ రాజకీయ కార్యకర్తలుగా రూపుదాల్చారు."

తమిళ సినీమాలు సాంఘిక సంస్కరణలకు తోడ్పడేవిగా ఉండటానికి, ఉత్తరాదిన ఇందుకు భిన్నంగా ఉండటానికి కారణ మేమిటి? "ఇందుకు నిజమైన కారణం, తమిళ చిత్రాల నిర్మాణంలో ముఖ్య భూమికి నిర్వహించినవారు 'సెల్ఫ్‌రెస్పెక్ట్' ఉద్యమ నాయకులు కావటం" అని అంటారు హార్డ్‌గ్రేవ్.

"ఈ మార్పుకు కారణం—అప్పటికి డి. ఎం. కె. ఎన్నికల రాజకీయాలలో ప్రవేశించటమేనని నా భావన" అని వ్యాఖ్యానించారు హార్డ్‌గ్రేవ్. 1957 సార్వత్రికఎన్నికల నాటికి డి. ఎం. కె. పూర్తిగా ఎన్నికల పోరాటంలో నిమగ్నమైంది. ఫలితంగా, ఆ పార్టీదోరణిలో కొంతమార్పు వచ్చింది. సాంఘిక విషయాలలో అనుసరిస్తూ వచ్చిన ఉగ్రవాదంలో కొంత మార్పువచ్చింది. దాతి మారింది. సాంఘిక విషయాలకు బదులు చారిత్రక అంశాలకు, ద్రావిడ సంస్కృతి ఉద్ధీపనకు ప్రాధాన్యత నివ్వటం ప్రారంభమైంది. తమిళం, ద్రావిడం అనే అంశాలను ముందు వరుసన నిలబెట్టారు. సంఘ సంస్కరణలను వెనకు నెట్టి తమిళ జాతీయతను ముందుకు తెచ్చారు.

తమిళనాయకుల ఆకర్షణ శక్తి గురించి హార్డ్‌గ్రేవ్ ఇలా అంటారు: "నేను వందలాది సినీ అభిమానులతో మాట్లాడాను. ఎం. జి. ఆర్. అభిమాని ఒకరు ఆయన చిత్రాన్ని 31 సార్లు చూశాడట. ఎం. జి. ఆర్. సినీమా విడుదలనాడు ఒక పెద్ద తిరునాళ్లజరుపుకుంటారు. ఆ నటుడు రాజకీయ రంగప్రవేశంతో ఈ అభిమాన సంఘాలన్నీ పార్టీ శాఖలుగా మారిపోయాయి. ఈ అభిమానులందరూ ఎం. జి. ఆర్. పార్టీ రాజకీయ కార్యకర్తలుగా రూపుదాల్చారు."

తమిళ సినీమాలు సాంఘిక సంస్కరణలకు తోడ్పడేవిగా ఉండటానికి, ఉత్తరాదిన ఇందుకు భిన్నంగా ఉండటానికి కారణ మేమిటి? "ఇందుకు నిజమైన కారణం, తమిళ చిత్రాల నిర్మాణంలో ముఖ్య భూమికి నిర్వహించినవారు 'సెల్ఫ్‌రెస్పెక్ట్' ఉద్యమ నాయకులు కావటం" అని అంటారు హార్డ్‌గ్రేవ్.

వార్తాకదంబం

అమరాపురంలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

అనంతపురం, మే 27: మడకశిరతాలూకా అమరాపురంలో యోజన సమితి వారు జూన్ 2, 3 తేదీలలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం నిర్వహిస్తారు. జూన్ 1న కంటి పరీక్షలు చేస్తారని, 2న అవసరమైన వారికి ఆపరేషన్లు చేస్తారని సమితి ఒక ప్రకటనలో తెలియజేసింది. కర్నూలు నేత్ర చికిత్సా విభాగం అధిపతి ప్రొఫెసర్ డా. లక్ష్మణరెడ్డి ఈ శిబిరాన్ని నిర్వహిస్తారు.

మహబూబ్‌నగర్‌లో ప్రకాశం వర్ధంతి

మహబూబ్‌నగర్, మే 27: పట్టణంలోని హరిజనవాడలో ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి 25వ వర్ధంతి వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సమాచారశాఖవారు ఒక గోష్ఠి ఏర్పాటు చేశారు. సభకు జిల్లా విద్యాధికారి శ్రీ కె. రామారావు అధ్యక్షత వహించారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ సి. కె. ఆచార్య శ్రీ ప్రకాశం పంతులుగారి జీవిత చరిత్రను గురించి ప్రసంగించారు. ఆంధ్రకేసరి గౌరవార్థం ఆయన పేరుతో ఏటా స్మారకోపన్యాసం ఏర్పాటు చేయాలని వక్తలు కోరారు. శ్రీ ప్రకాశంపంతులు గురించి యువకులలో చాలా మందికి తెలియదని, అందువల్ల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని వారు విజ్ఞప్తిచేశారు. శ్రీ ప్రకాశంగారు మంచి నటులని, అందువల్ల ఆయన స్మారకార్థం నాటక పోటీలు నిర్వహించడం సముచితమని వారు అన్నారు.

ఈ సందర్భంగా సమాచారశాఖవారు పలువ చిత్ర ప్రదర్శన, బుర్రకథ ఏర్పాటు చేశారు. (కం)

జూన్ 4న కార్మికుల ప్రదర్శనలు

విజయవాడ, మే 27: ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జూన్ 4న నిరసన ప్రదర్శనలు జరపాలని జాతీయ ప్రచార సంఘం నిర్ణయించింది.

ఈ పిలుపు ఇచ్చిన అనంతరం కూడా ప్రభుత్వపక్షంలో మార్పు రాలేదని ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశం చివర్లో ఒక చట్టం ఆమోదింపబడిందని మరొకటి ప్రవేశపెట్టబడిందని పిటిషన్లు కార్మిక ఉద్యమం హక్కులను సమూలంగా త్రుంచివేసినట్లు అవుతున్నదని సి. ఐ. టి. యు. రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ నండూరి ప్రసాదరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా జూన్ 4న పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహించాలని కార్మిక లోకానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

సినీ ఆపరేటర్ల సర్వీసులు క్రమబద్ధం చేయాలని విజ్ఞప్తి

భద్రాచలం, మే 27: గత 15 సంవత్సరాల నుండి సమాచార పౌర సంబంధాల శాఖలో పని చేస్తున్న సినీ ఆపరేటర్ల సర్వీసులు క్రమబద్ధం చేయాలని, ప్రమోషన్ గ్రేడ్, సెలెక్షన్ గ్రేడ్ విషయంలో జాప్యం జరుగుతున్నదని, ఖమ్మం జిల్లాలోని అర్హత గల సినీ ఆపరేటర్లకు "సెలక్షన్ గ్రేడ్" కల్పించాలని, కోరుతూ, రాష్ట్ర సినీ ఆపరేటర్ల యూనియన్ జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ డి. శ్రీరాములు సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టరుకు ఒక వినతి పత్రం సమర్పించినట్లు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఆధునికగృహసమ్మోదాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 27: విజయవాడ నగరంలో పెరుగుతున్న జనాభాకు తగినన్ని గృహాలు లేకపోవడం, అద్దెల భవనం కూడా నిరంతరం పెరుగుతూండటం అందరికీ తెలిసిందే.

నగరంలో దాదాపు 6 లక్షల జనాభా ఉండగా, 80 వేల నివాస గృహాలు మాత్రం ఉన్నట్లు అంచనా. దీనినిబట్టి ప్రస్తుతం నివాస గృహాల సంఖ్య పాలదన్నది స్పష్టమే.

ఇండ్లకొరత మూలంగానే హైదరాబాద్ వంటి నగరంలోకంటే కూడా ఇక్కడ పెచ్చు అద్దెలు పలుకుతున్నాయని కొందరు చెబుతూ వుంటారు.

గృహనిర్మాణ సామగ్రి ధరలు, కూలి రేట్లు బాగా పెరిగి పోవడం ఒక ఎత్తుకాగా, భూపరిమితి చట్టాల మూలంగా కూడా స్థలం సేకరించుకొని ఇల్లు కట్టుకోగలగడ మనేది పోట్టాన సాధ్యమయ్యే విషయం కావడంలేదు.

ఇప్పుడిప్పుడే కొన్ని వ్యాపార సంస్థలు ఇక్కడ గృహనిర్మాణానికి దిగుతూ వుండటం కన్పిస్తోంది.

రిజ్వి ఎంటర్ ప్రయిజెస్ అనే సంస్థ ఇక్కడి రింగ్‌రోడ్డులో 29 డిపార్టుమెంట్ల గృహ నిర్మాణాన్నిచేపట్టింది. మొత్తంవ్యయం రు 30 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశామని, 15 నెలల్లో నిర్మాణం పూర్తి అవుతుందని, 22 మంది సభ్యులు ముందుకు వచ్చారని సంస్థ మేనేజింగ్ పార్టనర్‌లు శ్రీ ఎస్. టి. ఆర్. గుప్త, శ్రీ బోయిపాటి శివ రామకృష్ణయ్య ఇక్కడ జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

అన్నీ అనుకూలించి తగిన సహాయ సహకారాలు లభిస్తే, త్వరలోనే మధ్యదాయ వర్గాల కోసం మరో సమాదాయాన్ని కూడా నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వారు చెప్పారు.

గజ్వేల్‌లో వ్యవసాయ సిబ్బంది ప్రదర్శన

గజ్వేల్, మే 27: మెదక్ జిల్లా వ్యవసాయశాఖ సిబ్బంది అధ్యక్షులు శ్రీ షంషేద్ హుస్సేన్ అధ్యక్షతలో గజ్వేల్ వ్యవసాయశాఖ సిబ్బంది 19వ తేదీన తమ కోర్కెలు సాధనకై నల్లజెండాలు ధరించి తాలూకాకార్యాలయంలో విధులు నిర్వహించారు.



స్త్రీల పాయిఖానాలో పురుషుల కేమిపని?

చిలకలూరిపేట పట్టణ మందలి స్త్రీల మరుగుదొడ్ల కొరకై గతంలో పట్టణ జనతా పార్టీ, యువ జనతాల ఆధ్వర్యాన ఆందోళన నిర్వహించిన ఫలితంగా మ్యునిసిపల్ మరుగు దొడ్లు వచ్చాయి. కిస్తూరిబా రోడ్డులో వున్న మరుగు దొడ్లకు ఒకప్రక్క సైకిల్ షాపు మరొకప్రక్క కమ్మరం కార్ఖానాలతో బాటు ద్వారము ఎదురు అనేక మోటారు వాహనములు, తోపుడుబండ్లు అడ్డుగా ఉండుటవలన స్త్రీలకు నిరుపయోగమగుచున్నది. పురుషులు ఉపయోగించుచున్నారు. ఆ ప్రాంతమందలి స్త్రీలు మలవిసర్జనకై ఎంతో దూరము వెళ్ళి వచ్చుటవలన తాము పనిచేయు సంస్థలకు పకాలములో వెళ్ళలేకపోవటంతో ఎంతో నిరాశ చెందుతున్నారు.

బొమ్మ, మాటలు:

—తోట మణిప్రసాదరావు

7వ క్లాసు పరీక్షలో 77 శాతం ఉత్తీర్ణత

కర్నూలు, మే 27: కర్నూలు జిల్లాలోని 307 ప్రాథమికోన్నత ఉన్నత పాటశాలల్లో 7వ తరగతి పరీక్షలకు 13969 మంది బాలురు, 5037 మంది బాలికలు మొత్తము 19006 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 10731 మంది బాలురు, 3910 మంది బాలికలు, మొత్తము 14641 మంది ఉత్తీర్ణులై 77 శాతము సాధించిరి. గత సంవత్సరము యీ జిల్లా 75.8 శాతము సాధించగా ఈ సంవత్సరము గత సంవత్సరమ కన్నా 1.2 అధిక శాతమున సాధించినది. 35 ప్రాథమికోన్నత పాటశాలలు, 17ఉన్నత పాటశాలలు నూటికి నూరు శాతము ఫలితములను సాధించినవి.

కర్నూలు జిల్లా యందు యీ సంవత్సరము హిందీ మినహాయించి తక్కిన సబ్జక్టులలో గరిష్ట మార్కులు సాధించి మొదటి నాలుగు స్థానములు (1) కె. వి. సురేష్‌బాబు, స్పెషల్ మునిసిపల్ ప్రాథమికోన్నత పాటశాల 36వేట కర్నూలు, 424 మార్కులు, (2) జి. లతామంజుల, జిల్లాపరిషత్‌బాలికోన్నతపాటశాల, కోయిలకుంట్ల, 422 మార్కులు. (3) ఎం. అహల్యాదేవి, జిల్లా పరిషత్ బాలికోన్నత పాటశాల, డోన, 419 మార్కులు, (4) టి. లక్ష్మీకాంత, సమితి ప్రాథమికోన్నత పాటశాల, చింతకుంట, ఆలూరుతాలూకా, 418 మార్కులు సాధించారు.

కర్నూలు జిల్లాలో 13 బ్లాకులలో ఆళ్లగడ్డ బ్లాకు 90.7 శాతము ఫలితములు సాధించి బ్లాకులలో ప్రథమ స్థానము వహించినది. ఆత్మకూరు బ్లాకు 63.7 శాతము సాధించిఅన్నిటికన్న చివరిస్థానమాక్రమించినది.

కర్నూలు, నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు పట్టణములలో కర్నూలు 75.2శాతం సాధించగా ఎమ్మిగనూరు 68.3 సాధించి నికృష్ట స్థానాన్ని పొందింది.

భాగ్యలక్ష్మి మిమ్మల్ని భాగ్యవంతుల్ని చేయనియండి.

భాగ్యలక్ష్మి
బంపర్ లాటరీ
Bhagyalakshmi
ANDHRA PRADESH STATE LOTTERY
3 మొదటి బహుమతులు
రూ. 1 లక్ష
మొత్తం బహుమతులు విలువ: రూ. 6,00,000
మొత్తం బహుమతుల సంఖ్య: 33,504
ఒక్కొక్కటి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా బహుమతులు గ్యారంటీ చేయబడినవి.
ఈ రోజే మీ టికెట్ కొనండి!
టికెట్టు వెల రూ. 1/-
పదిమంది కలిసి డబ్బు
ప్రతి నెల 8 మరియు 23 తేదీలో డ్రా.
ఎం. వి. ఎస్. ప్రసాద రావు, B.A., L.L.B.
కమిషనర్ ఆఫ్ స్టేట్ లాటరీస్,
కమిషనర్ ఆఫ్ స్టాంప్స్ మరియు
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, హైదరాబాద్. - 500 022.
ANDHRA PRADESH STATE LOTTERIES

ఈ రోజు రాత్రి 9.30 గంటలకు విజయవాడ, హైదరాబాద్ వివిధభారతి ప్రసారంలో భాగ్యలక్ష్మి రాగమాధురి ఫిలిం సంగీత కార్యక్రమం వినండి.



స్టాకిస్టులు:

* మాధవి సీల్స్ కార్పొరేషన్, కొత్తపేట, మెయిన్‌రోడ్, విజయవాడ (ఎ.పి.) ఫోన్: 71861
* భారత్ ఏజన్సీస్, 7.2-401, అశోక్ నగర్, మిషన్‌స్కూల్ వీధి, సికింద్రాబాద్ (ఎ.పి.) ఫోన్: 76593

నేడే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల!

లవారీస్ మరియు మాక్సర్ కాసిక్టరీ చిత్రాలు నిర్మించిన
ప్రకాష్ మెహ్రా అందించే మరో గొప్ప చిత్రం



'నమక్ హలాల్'

తా. అమితాబ్ బచ్చన్, శశి కపూర్, పర్వీన్ బాబి, స్మితాపాటిల్, మహిదా జోహార్, సురేష్ ఒబెరాయ్, వోంప్రకాష్, రంజీత్ & రామ్ సిధి.

నేటి నుండి 30 వ తేదీ వరకు
రోజూ 4 ఆటలు
మహేశ్వరి 70 ఎంఎం ఎ/సి

మంజు (ఎ/సి) సూరజ్ (ఎ/సి) మీరా డీలక్స్ (ఎ/సి)
విమల్ (ఎ/సి) అంబా (ఎ/సి) సైకైలైన్ (ఎ/సి)
కోణార్క్ (ఎ/సి) షమా (ఎ/సి)
ఉ. 11—00 2—15 5—45 9—00
రాజా డీలక్స్ (ఎ/సి) ఉ. 10—45 2—00 5—30 8—45

అడ్వాన్స్ బుకింగ్ మొదలయ్యింది. మహేశ్వరి ఉ. 11 నుండి 1 గం. & సా. 4 నుండి 5.00 గం. వరకు. మిగతా థియేటర్లలో ఉ. 11 నుండి 1 & సా. 4 నుండి 5—30 గంటల వరకు. — సందడి ఫిల్మ్స్ రిలీజ్.

నేడే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల!

నేటి నుండి 30 వ తేదీ బుధవారం వరకు రోజూ 4 ఆటలు
తారకరామా లో: ఉ. 11—15, 2—30, 6—15, 9—00
రాజేశ్వర్ లో: ఉ. 11—00, 2—15, 6—15, 9—15
మీరా & సత్యం లలో: ఉ. 11—45, 2—45, 6—45, 9—45
శ్రీ రమణలో: ఉ. 12—00, 3—00, 6—45, 9—30
శ్రీదేవి & శోభన లలో: ఉ. 11—15, 2—15, 6—15, 9—15



తారకరామా	రాజేశ్వర్	శ్రీదేవి	శోభన
ఏ/సి—హైదరాబాద్	సికింద్రాబాద్	ఏ/సి వెంకటగిరి	బళ్లారి
మీరా	శ్రీ రమణ	సత్యం	రాధిక
ఏ/సి—కైరతాబాద్	ఏ/సి—లంబర్ పేట	లక్డీ పేట	కాప్రా
రామా ఏ/సి	అలంకార్ ఏ/సి	కిన్నెరసాని	వినోదా ఏ/సి
వరంగల్	హన్మకొండ	ఖమ్మం	ఖమ్మం
అశోక	నటరాజ్ డీలక్స్		
నిజామాబాద్	నిజామాబాద్		

అడ్వాన్స్ బుకింగ్: అన్ని థియేటర్లలోను ప్రతి ఆటకు ఒక గంట ముందుగా.
—పబ్లిసిటీ: రామకృష్ణ.

ఆంధ్రరాష్ట్రంలో విడుదలయిన అన్ని కేంద్రాలలో విజయభేరి మ్రోగిస్తున్న ఇంట్లోరామయ్య-వీధిలోకృష్ణయ్య చిత్రం విజయోత్సవ సందర్భంగా ఫిలిమ్ కల్చరల్ అసోసియేషన్, గుంటూరు వారు ఆ-చిత్రంలోని పాటల పోటీ 12-6-1982 న జరుగు పాటల పోటీకి సంగీత దర్శకులు శ్రీ జె.విరాఘవులు న్యాయ నిర్ణేతగా వుందురు ఆ చిత్రంలోని ముఖ్యమైన మూడు సన్నివేశాలు, ఆ సన్నివేశంలో ఓ మాట, ఆ సన్నివేశంలో పాల్గొన్న పాత్రలపై 400 మాటలకు మించకుండా వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నారు. ఎంట్రీలు 1-6-82 లోగా ఈక్రింది చిరునామాకు పంపించవలెను

పి.వి.హనుమంతరావు,
పసుమర్తి ఎంటర్ ప్రైజెస్,
టిల్డుక్లబ్ రోడ్, కొత్తపేట,
గుంటూరు-522001.



13-6-1982 గుంటూరులో జరుగు 50 వ రోజు పండుగ సందర్భంగా నటీనటుల ద్వారా బహుమతి ప్రదానం జరుగును

కాంతకోసం కాదు కనకంకోసం

అలనాడు ట్రాయ్‌ని జయించడానికి గ్రీకులు 110 మంది సైనికులు పట్టే చక్రాల కొయ్యగుర్రాన్ని చేయించారు దీన్ని ట్రాయ్‌లోకి తీసుకువెళ్లాక శత్రువుని చితక బాది హెలెన్‌ని ఎత్తుకు పోయారు. ఇది చరిత్ర. ఈచరిత్రని గుర్తుతెచ్చే బ్రహ్మాండమైన కొయ్య గుర్రాన్ని టర్కీయాత్రల శాఖవారు తయారు చేయించారు. అయితే దీనిని చేయించినది హెలెన్ కోసం కాదు. ఏదేశీ ద్రవ్యంకోసం. ఇది యాత్రికులను ఆకర్షిస్తోంది దీనిని నిర్మించడానికి మూడేళ్లు పట్టింది. ఇందులో ఒక చక్కటి హోటలు ఏర్పాటు చేశారు. దీని నిర్మాణానికి 6 వేలబొస్లు (అక్షరాపాయల సైనికుల) బర్చయింది.

జంటి నగరాలలో సినిమాలు

తెలుగు:

బందిపోటుసింహం - సుదర్శన్ 70, మీరా, సత్యం 70, శ్రీదేవి
కలహాల కాపురం - సుదర్శన్ 35, అలంకార్, శేషమహల్
రంగూన్ రాజా — పద్మావతి, శోభన
దైవలీలలు - అజంతా
బాలనాగమ్మ — సుభాష్
పేటగాడు — పారడైజ్
శ్రీ కృష్ణావతారం - వసంత్
వాడుగున్నంభాలాట-దేవి 70, అంజలి.
టిక్, టిక్, టిక్ - సంధ్య 35, శామ్, యశోధర
ఇంట్లో రామయ్య-వీధిలో కృష్ణయ్య - శాంతి, చిత్రాణి
ప్రేమమూర్తులు-వెంకటేశ్, రాజేశ్వర్
విప్లవశంఖం - సంధ్య 70.
పున్నమినాగు - శ్రీ లక్ష్మి టాకీస్
కొండపిటి సింహం - సాగర్
బంగారు తాళుక - అప్సర
అడవిరాముడు — సంగం
ఏడంతస్తుల మేడ - కల్పన

హిందీ:

నమక్ హలాల్ — మహేశ్వర్ 70 మంజు, సూరజ్ మీరా డీలక్స్, విమల్, అంబ సైకైలైన్, కోణార్క్ శామ్. రాజా డీలక్స్
తన్హా ఆంఖే —ప్రభాత్.35
జజార్ — ఆషా
దుష్మన్ — విక్రాంతి
షాకిన్ — వర్ హీన్
డాన్ — ప్రభాత్-70
పతర్ కే సనం — అమృత్
మెన్ అఫ్ పవర్ మేరపథ —గోకుల్ 70
జూన్ క్రిజా — స్వప్న
పతాల్ —రామకృష్ణ-35. అలకా-ఆనంద్. శ్రీరమణ
కర్తవ్య — మనోహర్
జేక్ ప్రేమీ—వెంకటరమణ. మంజు
సంజాయతి — అశోక్
షోలే — రామకృష్ణ
ఏక్ హీబూర్ — కమల
నాగిన్ — సుధా-35
వసమ్ లేకేకనమ్—రాయల్, శామ్, ప్రశాంత్, సుధా డీలక్స్
ధర్మాన్ జాన్ — వర్ప్రసాద్
అనిదాత్ — లత
అంగూర్ — సన్ రంగ్
ఇనకార్ — మినిపాలెస్
ధాక్ కోర్ — నన్న.35

ఇంగ్లీషు:

గోల్ ఫింగర్ - ప్లాంగ్ 35
అరేబియన్ లవ్ పెన్ దర్ - పరమేశ్వరి, నటరాజ్
సౌండ్ ఆఫ్ మ్యూజిక్ - అమరావతి 70
నైట్ వింగ్ - షహీన్ 35
సూపర్ మాన్ II - సంతోష్ 70
చార్లీ చాప్లిన్ — టివోలి
హాడ్ మాక్స్ — శ్రీనివాస-35
ఎ టేల్ ఆఫ్ ఆఫ్రికా - పాలా
పే అవుట్ వెస్ట్ — లిబర్టీ
ఎయిర్ పోర్ట్ 80 - కోణార్
విస్ట్ ఆఫ్ ఫ్యూరీ - సంగీత్ 70
ది సెడ్యూసర్స్ - డ్రీంలాండ్

మలయాళం:

చంద్రబింబం — లైట్ హౌస్

ఉదయం సినిమాలు

తెలుగు:

పట్టుంమొగుడు పక్కటూరి పెళ్ళాం - సుదర్శన్ 70
రాధా మై డార్లింగ్— సుధా డీలక్స్. మినర్వా.
జీవనజ్యోతి - కోణార్క్ 70
అల్లా ఉద్దీన్ అద్భుతదీపం- మనోహర్
అరణ్యదేవుడు — తిరుమల
బాగ్దాది గజదొంగ — సంధ్య 35
పాతాళభైరవి - సత్యం 70
సత్యభామ - గోకుల్
వంశగౌరవం — విక్రాంతి
నమ్మకద్రోహులు — మీరా
రంగూన్ రాజా - దేవి 70, చిత్రాణి
మాబాబు - వెంకటేశ్ 70
బందిపోటుసింహం - పారడైజ్
వెలుగు నీడలు - శ్రీనివాస 35
మనలోడికి దమరా పండుగ — కోణార్ అమరావతి
సీతాకోక చిలుక - వెంకటరమణ
టిక్ టక్ టిక్ - రాజేశ్వర్
ఇంట్లో రామయ్య-వీధిలో కృష్ణయ్య. - లత
గృహప్రవేశం - సంగం. అంజలి
పీడ - సంధ్య 70
కలికిముగ్గు - శాంతి
అతనికంటే ఘనుడు - వసంత్
మళ్లీ పండిరి - సుదర్శన్ 35
సి. ఐ. డి. - సుభాష్
నాడే గెలుపు - పద్మావతి
మంచి మిత్రులు - కల్పన

హిందీ:

బాజార్ - సంతోష్ 70 నటరాజ్
మస్ట్ బిల్ - షహీన్
డయల్ 100 - పరమేశ్వరి
అనిశ్చిపెనింగ్ ఇన్ పారిస్ — నవరంగ్
అంగూర్ - మంజు
అప్నాబనాలో - మహేశ్వరి 70
పాయల్ కి ఝంకార్ - దిలీప్
అర్మాన్ — నన్న
మెహబూబా — అమృత్
దస్తక్ — వర్ హీన్ 70
ఇన్ సాఫ్ కరారాజు - ప్రభాత్ 70
ఆప్ కేదివాన - ప్రభాత్ 35
యహూది - రాజా డీలక్స్
రాస్తేకా పత్థర్ — అశోక్
ఆక్రోష్ - సంగీత్ 70
జీవన్ ధారా - రాయల్. ప్రశాంత్
చిట్ చోర్ — ఆనంద్

ఇంగ్లీషు:

ఆటమ్ సోనాట — సంగీత్ (1.45)

తమిళం:

యమనుక్కు యమన్ — నిబిర్, ఆనంద్.

'తెలుగుదేశం' యువజనుల సైకిల్ యాత్ర

హైదరాబాదు, మే 27:

తిరుపతిలో శుక్రవారం జరిగే "తెలుగుదేశం" రెండవ మహాసభలో పాల్గొనడానికి మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట తాలూకాలోని గిరిజన గ్రామం లింగాల నుండి 15 మంది యువకులు ఈ నెల 24 వ తేదీన సైకిళ్లపై బయలు దేరి వెళ్ళారు. 24 వ తేదీన లింగాలలో జరిగిన ఒక సమావేశంలో తెలుగుదేశం ప్రతినిధులు ఈ యువకులను అభినందించి వీడ్కోలు చెప్పారు. వీరు శుక్రవారం నాటికి తిరుపతి చేరుకుంటారు.

వివాహం

మద్రాసు కాన్సర్వేటరీ శ్రీ పుష్పాడ సుబ్రహ్మణ్యం శ్రేష్ఠ కుమారుడు. విజయవాడ ఆంధ్రపత్రిక ఆఫీసు ఉద్యోగి చి॥ పి. వి. చలపతిరావు (బాబు)కు బాపట్ల కిమ్మర్షియల్ టాక్సు ఇన్స్పెక్టరు శ్రీ కామరాజు రాఘవరావు కుమార్తె చి॥ ల॥ సౌ॥ కె. వి. నాగరాజ కుమారికి ఈ నెల 27న తిరుమలలోని కర్ణాటక గెస్ట్ హౌస్‌లో వివాహం జరిగింది. వధూవరులు బంధుమిత్రులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

టివీలో ఈరోజు

ఏజ్ఞాన వంచికి ఇండియన్ న్యూస్ రివ్యూ. పాలు-చేలు, క్రీడారంగం. భాగ్యదిర్శిని.

శుభాకాంక్షలు!!

నందమూరి "తారక రామారావుగారి" 60 వ జన్మదినోత్సవ సందర్భంగా మరియు "జస్టిస్ చౌదరి" విడుదల సందర్భంగా టర్నుక నిర్మాతలకు మరియు థియేటర్ యాజమాన్యములకు, లోటి అభిమానులకు ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు!

ఇట్లు,
నటరత్న నందమూరి కల్చరల్ అసోసియేషన్
బ్రహ్మణ వీధి, విజయవాడ—1.
ప్రెసిడెంట్: కె. పెరుమాల్ గుప్త
సెక్రటరీ: వి. శ్రీనివాసరావు

రేపే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల!

శని, ఆదివారాలలో రోజూ 4 ఆటలు

సుభాష్
ఎ/సి—హైదరాబాది
110-0 2-30 6-00 9-00

ప్యారడైజ్
ఎ/సి—సికింద్రాబాద్
11-30 3-00 6-30 9-30

తిరుమల
ఎ/సి— వాల్‌పూల్
11-30 2-30 6-00 9-00

అమరావతి 70 ఎంఎం
ఎ/సి— లకిడికాపూల్
ఉదయం 11 గంటలకు.

జెమిని
ఎ/సి — వరంగల్

శ్రీదేవి
హన్మకొండ
(ఉదయం ఆటలు మాత్రమే)

— సుదర్శన్ ఫిల్మ్స్ రిలీజ్

నేడు 50 వ రోజు
రోజూ 3 ఆటలు: 2—30 6—00 9—00

వినవ శంఖం పూరించిన వీర తెలంగాణా విప్లవ ప్రతానికానికి
మీ మాదాల రంగారావు విప్లవాభినందనలు.



సంధ్య 70 ఎంఎం ఎ/సి — హైదరాబాద్
కాకతీయ పిక్చర్ ప్యాలెస్ ఎ/సి — వరంగల్
రాఘవమహల్ ఖమ్మం — రోజూ ఉదయం ఆటలు
అన్నపూర్ణ పాలకొల్లు

సంచలన సంస్థ అందించిన మరో సంచలన చిత్రం

నిర్మాత కె. రాఘవ